సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 59 | వెల : 4 | మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# ఉత్తరాది రాష్ట్రాలకంటే అభివృద్ధి చెందటం తప్పా

## మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం

**ప్రదాని ఒకే ఎన్నిక వెనుక ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ దాని సారాంశం**
**రాష్ట్రాల హక్కులు లాక్కునేందుకు కేంద్రం యత్నం**
**దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి**



**హైదరాబాద్,ఫిబ్రవరి10:** ఉత్తరాది రాష్ట్రాలకంటే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయనా కేంద్రం నిధులు విడుదల చేయడం లేదా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశం.. ఒకే ఎన్నిక నిజానికి ఒకే వ్యక్తి..ఒకే పార్టీ అనే విధానమని..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రహస్య అజెండా అదే అని రేవంత్ రెడ్డి అన్నారు. నియోజక వర్గాల పునర్విభజన మరో అంశమని, కుటుంబ నియంత్రణ విధానంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాది ని శిక్షిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మలయాళీ దినపత్రిక మాతృభూమి కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం ప్రసంగించారు. రాజ్యాంగం ప్ర సాదించిన గ్యారంటీలను, మన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అ నేది నినాదం మాత్రమే కాదని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం లాకోవాలని చూస్తోందని, అందుకు ప్రధాన ఉదాహరణ యుజిసిలో సంస్కరణల పేరిట విసిల నియామకాన్ని సిఎం గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఒక్కతాటిపైకి రాకుంటే ఇప్పుడున్న పార్లమెంట్ స్థానాలు కూడా జనాభా దామాషా ప్రకారం తగ్గే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు లాంటిదని అన్నారు. తెలంగాణను భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్.. విజన్ - 2050, దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పనిచేయాలనే దానిపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ఒక ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామని వివరించారు. తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించామని, 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారన్నారు.

# పరీక్షలే సర్వస్వం కాదు..
# మనం రోబోలం కూడా కాదు

## పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద



కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోడీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోడీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.

# ఎన్నికలకు ముందు కూతలు
# అధికారంలోకి రాగానే కోతలు

## : హరీష్ రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి10:** తెలంగాణలో ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అన్న మా ట బోగస్ అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూతలు.. ఎన్నికలయ్యాక కోతలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కోతల సర్కార్ అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రైతులకు రూ. 432 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 48 గంటల్లో క్లియర్ చేస్తామని ఉత్తమ్ చెప్పారని, ఉత్తమ్ కుమార్ మాటలు.. ఉత్తర కుమార ప్రగల్బాలేనని మండిపడ్డారు. సన్న వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని దగా చేశారని తెలియజేశారు. పంటలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని బాధను వ్యక్తం చేశారు. రైతుల్ని ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని, కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ప్రజలు హామీలు నమ్మడం లేదని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన్రు.. రాహుల్ గాంధీని తీసుకు వచ్చి హామిలిప్పించారన్నారు.

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

## బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు

**నారాయణపేట,ఫిబ్రవరి10:** తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తు న్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచే స్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశిం చారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచే య డం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా



వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణపేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షే మంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగ లేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించా మన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధి స్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామ ంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు.

## కుంభమేళాలా భారీగా
# భక్తుల తాకిడి

**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి10:** కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల



కిలోమీటర్ల మేర వాహ నాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

## హైకోర్టు తీర్పులనే గౌరవించరా
### విద్యాశాఖపై తెలంగాణ
# హైకోర్టు ఆగ్రహం



**హైదరాబాద్,ఫిబ్రవరి10:**డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకం విషయంలో విద్యాశాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు ఉత్తర్వులున్నా అమలు చేయకపోవడమేంటని ప్రశ్నించింది. కోర్టు ధిక ్కరణగా భావించాల్సి వస్తుందని ప్రభుత్వ న్యాయవాదిని హెచ్చరించింది. ఈ కేసు విచారణకు హాజరై వివరణ ఇచ్చిన పాఠశాల విద్యాశాఖ కమి షనర్.. నియామక పక్రియ చేపట్టినట్లు తెలిపారు.

# రంగరాజన్‌కు సిఎం రేవంత్ పరామర్శ

## వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** మొయి నాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెం పుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మరోవైపు..



చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరి ంచారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరా ఘ వరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరు గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 'ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. నిందితులు ఖమ్మం, నిజా మాబాద్‌కు చెందినవారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నాం. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని రంగ రాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు నిరాక రించడంతో ఆయనపై దాడి చేశారని డీసీపీ వివరించారు. '2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్య ం'ను స్థాపించాడు. సామాజిక మా ధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు.

## ఇందిరమ్మ ఇళ్లకు
# ఉచిత ఇసుక సరఫరా



**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్**

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి.

# పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

## అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాల సీలో పొందుపరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశిం చారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరి జం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.



# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

## మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు



అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు.

ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ పక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది.

# నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాలునందు జరిగిన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ

## సమావేశానికి హాజరు అయిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు,ఐపీఎస్




**పల్నాడు జిల్లా ప్రతినిధి:-**కమిటీ చైర్మన్ పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శ్రీ ఎస్పీ యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు.సంబంధిత శాఖలైనటువంటి రెవిన్యూ, రవాణా, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ మరియు ఆరోగ్య శాఖలు పోలీసు శాఖతో సమన్వయం తో పనిచేయాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని , ఫోన్ మాట్లాడుతు డ్రైవ్ చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించేలా చూడాలని శ్రీ ఎస్పీ తెలిపారు.

శ్రీ ఎస్పీ యూ టర్న్ దగ్గర సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రొంపిచర్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎన్ఏఎం హైవే పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ కొరారు. అనంతరం నోడల్ అధికారి యాప్ పైన అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పైన నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేసారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ పాటు జిల్లా రవాణా శాఖ అధికారి,ఆం బి ఇ.ఇ రాజ నాయక్ , ఆర్టీసీ ఆర్.ఎం శ్రీనివాసరావు , ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు మరియు రోడ్ సేఫ్టీ ఎన్జీవో శ్రీమతి దుర్గ పద్మజ తదితరులు పాల్గొన్నారు

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి


## రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్



**మంథని /రామగుండం,చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి -10 (న్యూస్ 9):** రామగుండం ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం జిల్లాకు విచ్చేసిన ఆయనను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పూల మొక్కతో స్వాగతించారు. అనంతరం రామగుండం ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా లేబర్ ,ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,.... 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు.6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ మొక్కలు నాటారు. ఈ పర్యటనలో ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య,ఐటిఐ ప్రిన్సిపాల్ సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఆశిష్ స్టూడియోస్ అధినేత సత్యస్వాతి ఆధ్వర్యంలో ఘంటసాల వర్ధంతి కార్యక్రమం






**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఈ రోజు సోమవారం సాయంత్రం మధుర గాయకులు పద్మశ్రీ గంటసాల వెంకటేశ్వరావు మాస్థారు వర్ధంతి పురస్కరించుకొని సాయంత్రం 5 గంటలకు విజయవాడ గాంధీనగర్ శ్రీహనుమంతరాయ గ్రంధాలయం హాలు నందు పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి కార్యక్రమానికి ఘన నివాళి అర్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రముఖ ఆశిష్ స్టూడియోస్ అధినేత్రి ప్రఖ్యాత గాయని సత్యస్వాతి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గాయకులను ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రంలో ఉన్న గాన ప్రియులను ఆహ్వానించటం జరిగింది,సత్యస్వాతి మరియు నవ యువ గాయకులు సూర్య పరివేక్షంలో గాయకులకు విజయవాడలోనీ ఆషీష్ స్టూడియో రాగాలహరి అనే బ్యానర్ తో ఎందరో గాన గాంధర్వులకు తమ మన స్టూడియోలో ఆలపించేందుకు అవకాశాలు కల్పిస్తూ ఈ రాగలహరి వేదిక ద్వారా కొన్ని వేల పాటలకు సూర్య పర్యవేక్షణలో ట్రాకులను అందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గాయని గాయకులకు వారి వంతు సహాయ సహకారాలు అందిస్తూ గాయకులకు అండదండగా నిలబడి ఈరోజు గాన గాంధర్వుడు ఘంటసాల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ లిమానవుడే మహనీయుడులిఅనే టైటిల్ తో ఘన నీవాళ్లులు అర్పించేందు ప్రతి ఒక్కరు పాల్గొనాలి అనే ఆశయంతో ఆశిష్ స్టూడియోస్ వారి సమర్పణలో రాగలహరి బ్యానర్ పై అనేక వేల ఈవెంట్స్ చేస్తూ శ్రీమతి సత్యాస్వాతి ఆరాధ్యులగారి ఆధ్వర్యములో "మానవుడే మహనీయుడు"పేరుతో ఘంటసాల మాష్టారు గారి మధుర సంగీత సుస్వర గీతాలతో "సినీ సంగీత గానలహరి" నిర్వహించటం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో అన్ని రంగాల కళా సంస్థలను,గాయనీ గాయకులను, సంగీత ప్రియులకు హృదయపూర్వక ఆహ్వానములు పంపించారు.ఎలా సంగీత సాగరంలో కొనసాగుతున్న గాయనీ గాయకులకు మన తరఫున కృతజ్ఞతలు తెలియజేసి ప్రోత్సహిద్దాం.

# బీసీ బిడ్డల్లారా మన బీసీ బిడ్డను గెలిపించుకోవడానికి ఇక సిద్ధంగా ఉండండి

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజ్.



**నల్గొండ 10 ఫిబ్రవరి,( న్యూస్ 9 )** టీచర్స్ ఎమ్మెల్సీ నామినేషన్ గడువు ఫిబ్రవరి 10న,ముగియనుండటంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నామినేషన్లు వేయడం జరిగింది. వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్సీ అభ్యర్థి పూల రవీందర్ కు బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బీటీఎఫ్), ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ (టీటీఏ) సంఘాలు మద్దతు ప్రకటించాయి అలాగే నల్లగొండ,ఖమ్మం,వరంగల్ అభ్యర్థి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బలపరిచిన అభ్యర్థి పూల రవీందర్ తో కలిసి సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ జన సమూహంతో నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర రాజకీయం బీసీ బహుజన బిడ్డలదేనని తెలియజేస్తూ అగ్రకులాలకు చెందిన ఏ ఒక్క రెడ్డిని ఇక గెలిపించేదే లేదని,గెలిచే అభ్యర్థులు బీసీ బహుజన బిడ్డలేనని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. బీసీ బిడ్డల్లారా మన బీసీ బిడ్డను గెలిపించుకో వడానికి ఇక సిద్ధంగాఉండడని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న తో కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, అనేకమంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజ్ జయరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరించండి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 10, ( న్యూస్ 9):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులు మండల కేంద్రంలో సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా బాయికాటి హుస్సేన్ పీరా, ఉపాధ్యక్షుడిగా హుస్సేన్ వలి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన వారు అందరూ కలిసి టీడీపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, సీఐ రమేష్ బాబు, తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముస్లిం మైనార్టీ సోదరులు మరియు బాయికాటి బ్రదర్స్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటాను పంగులూరి పుల్లయ్య



**పల్నాడు జిల్లా ప్రతినిధి:-** గామ అభివృద్ధికి ఎప్పుడు ముందుంటారని రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి పుల్లయ్య అన్నారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో శరవేగంగా జరుగుతున్న సి.సి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో ఒప్పిచర్ల గ్రామం అభివృద్ధికి నోచుకో లేదంటూ అయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చొరవతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని అయన అన్నారు. గ్రామంలో ప్రతి రహదారిని కూడా సి.సి రోడ్డు వేసేందుకు ప్రణాళికలను రూపొందించమన్నారు. రెండు సంవత్సరాల్లో గ్రామంలో ప్రతి రహదారికి సీ.సీ రోడ్డు వేయడం జరిగిద్దన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రత్యేక చొరవతోనే మాచర్లనియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పంగులూరి పుల్లయ్య అన్నారు.

# ఎంపీ ని ఏక వచనంతో పిలిచే స్థాయి నీది కాదు : గాడిపత్తి పూర్ణయ్య

## ఎంపీపై నిందలు వేస్తే సహించేది లేదు



**పల్నాడు జిల్లా ప్రతినిధి:-** నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల ను ఇటీవల ఉండవల్లి అనూష అనే మహిళ తమ ట్విట్టర్ లో ఏక వచనం పదాలు వాడడం సరైన పద్ధతి కాదు అని గాడిపత్తి పూర్ణయ్య అన్నారు. ఉండవల్లి అనూష మహిళా అని గౌరవిస్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లా అభివృద్ధికై ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై పోరాడి. పల్నాడు జిల్లాకు నిధులు తీసుకొస్తుంటే ఎంపీని తక్కువ చేసి మాట్లాడటం పద్ధతి కాదని హెచ్చరించారు. పల్నాడు ప్రజలకు ఎంపీ ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి ప్రజల సమస్యలను పరిష్కరించే ఏకైక ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అని అన్నారు. పల్నాడు జిల్లాలో ఎంపీని అభిమానించే వాళ్లే తప్ప. ద్వేషించే వాళ్లే లేరని వారు అన్నారు. అలాంటి ఎంపీని నీ నోటికి ఏది వస్తే అది. అనడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటి కైనా ఎంపీ గురించి తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. పల్నాడు ప్రజలలో ఆదరణ చూస్తే నువ్వు తట్టుకోలేవు అని అయన అన్నారు.

# పేకాట స్థావరంపై దాడి - 4 వ్యక్తులు అరెస్టు, రూ.45,250/- నగదు మరియు 4 సెల్ ఫోన్లు సీజ్.

**పల్నాడు జిల్లా ప్రతినిది:-** పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈరోజు మధ్యాహ్నం 3.40 నిమిషాల ప్రాంతంలో మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి కంభంపాడు గ్రామ శివారు పొలాలలో పేకాట ఆడుతున్న వారిని తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన మాచర్ల రూరల్ ఎస్ఐ రవి కుమార్ గారు. పేకాట ఆడుచున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 45,250/- నగదు, మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగినది.మాచర్ల రూరల్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శ్రీ ఎస్పీ ఆదేశాల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# లంచం తీసుకుంటూ పట్టుబడిన చిలకలూరిపేట మండలం ఎంఈఓ

## చిలకలూరిపేటఎంఈఓలక్షిబాయి లనివాసం పై ఏసీబి దాడి



**పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు చల్లా వెంకట శ్రీనివాస రావు పిర్యాదు మేరకు దాడి చేసిన ఏసిబి అధకారులు పీ ఎఫ్ డబ్బులు ఫైల్ ట్రెజరీ కి పంపడానికి 30 వేలు డిమాండ్ చేసిన ఎంఈ ఓ డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసీబి అధికారులు.మధ్యవర్తి మాజేటి వెంకట శ్రీనివాస్ రావు చేత డబ్బులు డిమాండ్ చేసిన ఎంఈఓ లక్ష్మి.ఇద్దరిని పట్టుకున్న గుంటూరు ఎ సి బి అధికారులు.

# 18వ బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డు కాన్ఫరెన్స్ దరఖాస్తు ల ఎంపిక కొరకై ఆహ్వానం

**బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ మెంబర్ బాధ వెంకటేష్ పిలుపు**



**10 ఫిబ్రవరి న్యూస్ 9 పెద్దపెల్లి గోదావరిఖని న్యూస్:** బహుజనసాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మమైన మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం సర్వేపల్లి రాధాకృష్ణ చాకలి ఐలమ్మ సంఘ సేవకులకు స్వచ్ఛంద సంస్థలకు వివిధ రంగాలలోని యోగ కరాటే క్రీడ రంగాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మరియు ప్రజా నాయకులకు ఆయన సర్పంచి ఎంపీటీసీ జడ్పీటీసీ ఎంపీ ఎమ్మెల్యే వైద్య విద్య ఇంజనీరు విభాగాలలో సేవలు అందించిన మరియు వివిధ రకాల నాట్య కళ సాహిత్య రంగాలలో గుర్తింపు సాధించిన వారికి ఈ అవార్డులను 5వ. వెస్టర్న్ ఇండియా కాన్ఫరెన్స్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ గుజరాత్ రాజస్థాన్ మరియు గోవా స్టేట్స్ దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఈ అవార్డు లను తేదీ 25-03-2025 న. ఉదయము. 87.వరకు పండిత్ జవహర్లాల్ నెహ్రూ సంస్కృతిక భవన్ గోలే రోడ్ పూనే టౌన్ మహారాష్ట్ర స్టేట్.జరుగును.) ఎంపిక చేయడం జరుగును చేయడం జరుగుతున్నది. అవార్డు దరఖాస్తు ఫారంల కొరకై. బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్. బాదే. వెంకటేశం. సెల్ నెంబర్. 9000433586

# భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదిక అందించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని / పెద్దపల్లి,చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి 10 ( న్యూస్ 9):** భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఆయన భూగర్భ జలాల సంచార ప్రయోగశాలవాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. భూగర్భ జలాల శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు కింద భూగర్భ జలాల నాణ్యత విశ్లేషణ కోసం సంచార నాణ్యత ప్రయోగశాల (మొబైల్ క్వాలిటీ ల్యాబ్ ఆన్ వీల్స్) ను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. రామగుండం పరిసర ప్రాంతాలు, ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతంలో భూగర్భ జలాల నాణ్యత పై అధ్యయనం చేసి నివేదికల సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలాల అధికారి జి.లావణ్య, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# బీసీ భవనం కు నిధులు మంజూరు చేయాలని మంత్రి కి వినతి పత్రం

**మంథని,చేరాలరవీందర్‌నేత,ఫిబ్రవరి10(న్యూస్ 9):** మంథని మున్సిపాలిటీ బీసీ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొటికారి కిషన్ జీ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంథని మున్సిపల్ పరిధిలో ఐదు గుంటల స్థలం ఇచ్చేందుకు మున్సిపల్ పాలక వర్గం తీర్మానం చేశారని, అంతకు పూర్వం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల కేటాయించారని, ఆ నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా



# పంచాయతీ విలీన ప్రక్రియ అనంతరం అభివృద్ధిపై దృష్టి



**పల్నాడు జిల్లా ప్రతినిధి:-** విజయపురి సౌత్ ప్రజల చిరకాల వాంఛ అయిన పంచాయితీ కల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీర్చిందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం విజయపురి సౌత్ లో ఆ ప్రాంత ప్రజలు పలువురు ఎమ్మెల్యే జూలకంటిని కలిసి పలు అభివృద్ధి పనుల గురించి అడిగారు. దీనికి స్పందించినాయన పంచాయితీలో విలీన ప్రక్రియ అనంతరం ప్రభుత్వానికి భూములు స్వాధీనం అయిన తరువాత ఎంత మేర మిగులు భూములు ఉన్నాయని విధానపరంగా చర్చించాల్సి ఉంటుందని అన్నారు. మిగులు భూములు పేదల నివాసాల నిర్మాణానికి ఎంత మేర ఇవ్వగలుగుతాము నిర్మాణాలకు విధానపరమైన అనుమతులు ఇస్తారా లేదా అనే అంశాలను చర్చించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికీ విజయపురి సౌత్ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వారికి తెలిపారు.

# వినుకొండకు లెదర్ పార్క్



**స్థల పరిశీలన చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు.**

**పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మల్టీ నేషనల్ కంపెనీలతో వినుకొండకు లెదర్ పార్క్ రాబోతుంది. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద సర్వేనెంబర్1లో 98.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించగా భూమిని చదును చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గా సోమవారం స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. రీబోక్,పుమా, నైక్ వంటి పలు లెదర్ కంపెనీలు వినుకొండకు రాబోతున్నాయని, దీనివలన నియోజకవర్గంలో 20 నుండి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల సొంత అవసరాలకు అతి తక్కువ ధరకు మట్టి, మొరం తీసుకునేందుకు అనుమతి మంజూరు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని/ పెద్దపల్లి,చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి -10 ( న్యూస్ 9):** సామాన్య ప్రజలకు సొంత అవసరాల కోసం అవసరమైన మట్టి ,మొరం తీసుకునేందుకు తహసీల్దారుల ద్వారా అతి తక్కువ ధరకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సొంత ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టి, మొరం సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జిల్లాల్లో మట్టి, మొరం తీసుకునేందుకు ఒక ట్రాక్టర్ 200 రూపాయలు, టిప్పర్ 800 రూపాయల రుసుము తహసిల్దార్ లకు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ తెలిపారు. మట్టి, మొరం అవసరమైన వారు మండల తహసిల్దార్ కార్యాలయంలో మట్టి అవసరం, ట్రిప్పుల వివరాలు, వాహన వివరాలు, డ్రైవర్ లైసెన్స్ కాపీ ను జత చేస్తూ దరఖాస్తు చేసుకుని ట్రాక్టర్ 200 రూపాయల, టిప్పర్ 800 రూపాయలు చొప్పున రుసుము చెల్లించిన 24 గంటల్లో అనుమతులు జారీ అవుతాయని అన్నారు.మట్టి తరలింపు స్థలం, తేదీ, సమయం, అనుమతించిన వాహనాలు వివరాలతో తహసిల్దార్ అనుమతులు జారీ చేస్తారని, తహసిల్దార్ జారీ చేసిన అనుమతి పత్రంతో సంబంధిత మండలంలో గుర్తించిన లోకల్ రిసోర్స్ వద్ద నుంచి మట్టి, మొరం ను తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. మట్టి సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఎక్కడా డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాలని, సాయంత్రం 5 తరువాత మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మట్టి తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్, టిప్పర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని, వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. మండలాల్లో గుర్తించిన మట్టి లోకల్ రీసోర్స్ లలో సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే మట్టి వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి నెలా మట్టి తరలింపు వివరాలతో నివేదికను సంబంధిత తహసిల్దార్లు అందించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# హామీలు అమలు చేయ్. లేదంటే దిగిపో

**కాంగ్రెస్ సర్కారుపై రైతన్నల నిరసన కార్యక్రమం**
**179 గ్రామ పంచాయితీల్లో రైతన్నల నిరసనగళం**
**పత్యక్షంగా నిరసనలో పాల్గొన్న 20 వేల మంది రైతులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**





**న్యూస్ 9 ప్రతినిధి, నర్సంపేట డివిజన్,** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆద్వర్యంలో కదలిన రైతన్నలు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని డిమాండ్ చేస్తూ స్వగ్రామామైన నల్లబెల్లిలో రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ.రుణ మాఫి, రైతు భరోసా,బోనస్, రైతుకూలి సాయం పేరుతో రైతన్నకు దోకా చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం పై రోడ్లపైకి వచ్చి రేవంత్ సర్కారుపై మెరుపు నిరసన తెలిపిన రైతులు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యక్షంగా నిరసనలో పాల్గొన్న 20 వేల మంది రైతులు. సర్కారు అసమర్థతను నిలదీసేందుకు కదంతొక్కిన 179 పల్లెలు. హామీలు అమలు చేయ్. లేదంటే దిగిపో అంటూ గర్జించిన రైతులు అని అన్నారు. బోనస్ హామీ బోగస్ అని తేలిపోయింది రుణమాఫీ కాక రైతు బ్రతుకు రణంగా మారింది. కాంగ్రేస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకైంది అన్నారు.వ్యవసాయ కూలీలను బానిసలుగా చూస్తున్న కాంగ్రేస్ సర్కారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# లింగమంతుల జాతర గోడపత్రికను ఆవిష్కరించిన దేవాలయ చైర్మన్ పోలేబోయిన నరసయ్య యాదవ్

**సన్మానించిన బీసీ జేఏసీ కో- కన్వీనర్లు చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు.**




**మిర్యాలగూడ 10 ఫిబ్రవరి, ( న్యూస్ 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావుపూలే బీసీ భవనంలో లింగమంతుల స్వామి పెద్దగట్టు దేవస్థానం చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ కో-కన్వీనర్ చేయకండి మురళి యాదవ్ తో పాటుగా యాదవ కుల సంఘాల నాయకులు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద రెండవ జాతరని తెలియజేయడం జరిగింది. జాతర గోడపత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మరియు బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్,గౌరవ సలహాదారు గుండె బోయిన నాగేశ్వరరావు యాదవ్,బిజెపి నాయకులు బంటు సైదులు,పబ్బతి కోటయ్య, సిహెచ్.వెంకటేశ్వర్లు,యాదవ్ బీసీ జిల్లా కార్యదర్శి, కో-కన్వీనర్ దాస రాజు జయరాజు,తెలంగాణ యాదవ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు అంజి యాదవ్, యాదవ సంఘం నాయకులు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు యువజన సంఘం నాయకులు లింగరాజు,వెంకన్న,రాజు,బీసీ సంఘం నాయకులు తదితరులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రావుల రాజేందర్ ను సన్మానించిన బీజేపీ నాయకులు

## విరబోయిన రాజేందం



**మంథని, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి -10( న్యూస్ 9):** అఖిలభారత కొలి సమాజ్ (ముదిరాజ్) జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమితులై మొదటి సారి మంథని నియోజకవర్గానికి విచ్చేసిన బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు రావుల రాజేందర్ ముదిరాజ్ ని శాలువతో సన్మానం చేసిన మంథని నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు, బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి,రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి,ముదిరాజ్ నాయకులు పోతారవేని క్రాంతి కుమార్ ముదిరాజ్, మంథని మండలం బీ జీ పీ , సబ్బని సంతోష్ ముదిరాజ్, పెయ్యాల కుమార్ ముదిరాజ్, బర్ల సదానందం ముదిరాజ్ ,తాళ్ల రాజయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు బిగ్ అప్డేట్



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్దిదారుల జాబితాను సిద్దం చేసారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారలు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ది దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.లబ్దిదారుల కోసంతమ స్థలంలో లబ్దిదారుడు ముగ్గు పోసుకొని సిద్దమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్దిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు.నియోజకవర్గాల వారీగాప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

## శాతవాహన ఎక్స్ ప్రెస్ లో వెళ్లే వారికి అదిరిపోయే న్యూస్

**విజయవాడ:**దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ -సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య రాకపోకలు సాగించే శాతవాహన ఎక్స్ ప్రెస్ రైళ్లలో (నం.12713/12714)లో ప్రయాణించే వారికి అధికారులు ఇవాళ గుడ్ న్యూస్ చెప్పారు. ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ గా పాపులర్ అయిన ఈ రైళ్లలో ప్రయాణించే వారి భద్రత, సౌకర్యం కోసం ఓ కీలక మార్పు చేశారు. దీని ఉపయోగాలను వివరిస్తూ దక్షిణ మధ్య రైల్వే ఇవాళ ఓ ప్రకటన విడుదల చేసింది.విజయవాడ-సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య రాకపోకలు సాగిస్తున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రస్తుతం ఉన్న కోచ్‌ల స్థానంలో ఆధునిక లింకే హాఫ్‌మన్ బుష్ కోచ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రయాణీకులకు సురక్షితమైన, మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని ఇవ్వడానికి ఇలా కోచ్ లను మారుస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ కోచ్ ల మార్పు వల్ల



ప్రయాణికులకు కలిగే సౌకర్యాలను కూడా వివరించారు.ఈ అధునాతన కోచ్ ల వల్ల ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ అనుభవం లభిస్తుందన్నారు. మెరుగైన కుషనింగ్, ఎయిర్ సస్పెన్షన్ సిస్టమ్‌లు, విశాలమైన విండోలతో సమర్థతాపరంగా సీట్లను రూపొందించినట్లు తెలిపారు. అలాగే కోచ్‌ల మెరుగైన స్థిరత్వంతో రైలు అధిక వేగంతో ప్రయాణించే అవకాశం లభించింది. అలాగే ఆధునిక ఇంటీరియర్స్, మెరుగైన వెంటిలేషన్, నాయిస్ తగ్గింపు ఫీచర్లు ప్రీమియం ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయన్నారు.ఎల్‌హెచ్‌బి కోచ్‌లు యాంటీ-క్లైంబింగ్ టెక్నాలజీ, మెరుగైన క్రాష్‌వర్తినెస్‌తో సహా అధునాతన భద్రతా ఫీచర్లతో రూపొందించబడ్డాయని అధికారులు చెప్తున్నారు. పట్టాలు తప్పే ప్రమాదాన్ని తగ్గించడం, ప్రయాణీకుల రక్షణకు భరోసా ఇవ్వడం వీటి లక్ష్యం. అలాగే హాట్ బఫే కారు పూర్తిగా ఎయిర్ కండిషన్ చేశారు. అలాగే ఇండక్షన్ ఫ్లేమ్ వంటతో ఇన్‌స్టాల్ చేశారు. ఆటోమేటిక్ ఫైర్ డిటెక్షన్ , సప్రెషన్ సిస్టమ్‌తో వీటిని రూపొందించారు.ఎల్‌హెచ్‌బి కోచ్‌ల ప్రవేశంతో శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు సురక్షితమైన, సాఫీగా, మరింత ఆనందదాయకమైన ప్రయాణాన్ని అనుభవించవచ్చని సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ నరేంద్ర ఎ పాటిల్ తెపారు. భారతీయ రైల్వేలు, దాని మౌలిక సదుపాయాలను, రోలింగ్ స్టాక్‌ను ఆధునీకరించడానికి తమ నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు.

## కిరణ్ రాయల్ బాధితురాలి అరెస్ట్-సినీ ఫక్కీలో- జైపూర్ పోలీసుల ఎంట్రీ..!

**తిరుపతి :**ఏపీలో జనసేన పార్టీ తిరుపతి ఇన్ చార్జ్ గా ఉన్న కిరణ్ రాయల్ లైంగిక వేధింపుల వ్యవహారం ఓవైపు కలకలం రేపుతుండగానే.. ఆయన బాధితురాలిని జైపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఉదయం నుంచీ చోటు చేసుకున్న నాటకీయ పరిణామాల్లో ఆమెను పోలీసులు చివరికి అరెస్టు చేసి తీసుకెళ్లడం మరింత సంచలనంగా మారింది. అంతకు ముందే తిరుపతిలో ఆమె ప్రెస్ మీట్ పెట్టి కిరణ్ రాయల్ పై ఆరోపణలు గుప్పించారు.కిరణ్ రాయల్ మాటలకు మోసపోయానని, తన పిల్లల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్నానని ఆమె తెలిపారు. రాయల్ నుంచి తనకు , తన పిల్లలకు ప్రాణహాని ఉందన్నారు. తన వెనక జనసేన పార్టీ ఉందని, పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, వీరమహిళలు ఉన్నారన్నదే అతని ధైర్యం అన్నారు. అతన్ని నమ్మడం తాను చెసిన తప్పు అన్నారు.ఆర్థిక లావాదేవీలు లేవని



2016లోనే తెగిపోయాయని చెపుతున్న కిరణ్, తనకు 2023లో ఎందుకు చెక్కులు ఇచ్చాడని అడిగారు. తనతో పాటు గతంలో ఎంతో మందిని మోసం చేసాడన్నారు. తన చావుతర్వాత అయిన తన పిల్లలకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.తన వెనక ఏ పార్టీ లేదని, తనకు జరిగిన అన్యాయానికి, న్యాయం చేయాలని అర్థిస్తున్నట్లు తెలిపారు. తన డబ్బులు తనకు కావాలని కోరారు. అవసరం తిరిపోతూనే వారిపై అభియోగాలు వేస్తాడని కిరణ్ రాయల్ ను విమర్శించారు. తాను కిలాడి లేడీ అయితే, పండుగలకు, పుట్టిన రోజులకు వారి పిల్లలు ఎందుకు తమ ఇంటికి వచ్చారని నిలదీశారు. తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అన్ని ఆధారాలను విడుదల చేస్తే కిరణ్ ప్రాణాలతో ఉండడన్నారు. అతని సన్నిహితులు కానీ,అతను కానీ కాణిపాకం వచ్చి ప్రమాణం చేస్తే,డబ్బులు వదిలేస్తానన్నారు. ఒంటరి మహిళను అని కొట్టడం,మోసం చేసాడన్నారు.పిల్లల కోసం ఇన్ని రోజులు బయటకు రాలేదన్నారు.ఈ ప్రెస్ మీట్ ముగియగానే ఆమెను జైపూర్ పోలీసులు సడన్ గా ఎంట్రీ ఇచ్చి అరెస్టు చేశారు. ఓ చెక్ బౌన్స్ కేసులో ఆమెను అరెస్టు చేసినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ కేసు అని కూడా చెప్తున్నారు. దీంతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఇప్పటికే కిరణ్ రాయల్ ను జనసేన పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశించారు.

# కేసీఆర్ కన్నా ముందు లోకేశ్.. తెలంగాణపై స్పెషల్ స్కెచ్



**అమరావతి :**రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉనికి కోల్పోయిన టీడీపీ.. తాజాగా పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది.తెలంగాణలో టీడీపీని విస్తరించాలనే ఆలోచన ఆ పార్టీలో ఎక్కువవుతోంది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉనికి కోల్పోయిన టీడీపీ.. తాజాగా పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం తర్వాత అధినేత చంద్రబాబు ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. అయితే ఏపీ పాలన వ్యవహారాల్లో బిజీ అయిపోయిన చంద్రబాబు.. ఎన్నికలు జరిగి 8 నెలలు అవుతున్నా తెలంగాణపై ఫోకస్ చేయలేకపోతున్నారు. దీంతో ఆ పనిని తన కుమారుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కు అప్పగించినట్లు చెబుతున్నారు. తెలంగాణలో కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందేలా చంద్రబాబు తనయుడు లోకేశ్ పకడ్బందీ వ్యూహ రచన చేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్, ఆయన ఒకప్పటి సహచరుడు, షో టైమ్ కన్సల్టెన్సీ వ్యవస్థాపకుడు రాబిన్ శర్మ సహాయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇటీవలే ప్రశాంత్ కిశోర్ తో భేటీ అయిన లోకేశ్.. తెలంగాణలో పార్టీని ఎలా బలోపేతం చేయాలనే విషయమే ఎక్కువ చర్చించినట్లు చెబుతున్నారు. గతంలో బీఆర్ఎస్ కోసం పనిచేసిన ప్రశాంత్ కిశోర్ కు తెలంగాణ రాజకీయాలపై అవగాహన ఉంది. దీంతో ఆయన సూచనలు అక్కరకు వస్తాయని లోకేశ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా గత ఎన్నికల్లో ఏపీలో కూటమి విజయానికి ప్రణాళికలు రచించిన రాబిన్ శర్మ సేవలను తెలంగాణలో వాడుకోవాలని భావిస్తున్నారట.ప్రస్తుతం తెలంగాణలో టీడీపీ ఎదిగేందుకు తగిన వాతావరణం ఉందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలను తిరిగి తెప్పించి బలోపేతం చేయాలని చూస్తున్నారని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ట్రయాంగల్ ఫైట్ నడుస్తోంది. అయితే బీఆర్ఎస్ ప్రస్తుతానికి బలంగా కనిపిస్తున్నా, ఆ పార్టీ అధినేత కేసీఆర్ జనం మధ్యకు రావడం లేదు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావులే అంతా తామై వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ చురుగ్గా పావులు కదుపుతోంది. అయితే టీడీపీ తెలంగాణ పల్లెల్లో ఇప్పటికీ సానుభూతిపరులు ఉన్నారని, కార్యకర్తలు చెక్కు చెదరలేదని ఆ పార్టీ అంచనా వేస్తోంది. నాయకత్వం లేకపోవడమే మైనస్గా భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అయ్యేలోగా ఆ పార్టీ నుంచి పాత టీడీపీ నేతలను రప్పించి తెలంగాణ పుంజుకోవచ్చని చూస్తోంది. దీనిపై మంత్రి లోకేశ్ రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.వాస్తవానికి తెలంగాణలో టీడీపీ బలోపేతంపై చాలా కాలం నుంచి వర్క్ చేస్తున్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నుంచి పలువురు సీనియర్లను తీసుకోవాలని చూశారని చెబుతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుతోపాటు ఇంకొందరు బీఆర్ఎస్ నేతలు టీడీపీ అధిష్ఠానంతో చర్చలు జరిపినట్లు చెబుతున్నారు. అదేవిధంగా బీజేపీతో మిత్రుత్వం కూడా తెలంగాణలో టీడీపీ బలపడేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారట. మైనార్టీల్లో టీడీపీకి మంచి బలం ఉంది. ఆ వర్గాన్ని ఆకట్టుకోవడంలో బీజేపీకి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. దీంతో ఆ వర్గం ఓట్ల కోసం బీజేపీ కూడా తెలంగాణలో టీడీపీ పుంజుకోవాలని ఆశిస్తోందని అంటున్నారు. ఉబయ కుశోలపరిగా రెండు పార్టీల మధ్య ఓ అవగాహనతో బీఆర్ఎస్ ను వీక్ చేసి ఆ ప్లేస్ లోకి టీడీపీని తీసుకురావాలని చూస్తున్నట్లు చర్చలు సాగుతున్నాయి. మరి లోకేశ్ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో.. చూడాల్సివుంది.

# రోజాకు జగన్ మార్క్ షాక్

## గాలి తనయుడు వైసీపీలోకి !

**చిత్తూరు జిల్లా :**చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఆర్కే రోజాకు భారీ షాక్ ఇస్తోంది వైసీపీ అధినాయకత్వం. జగనన్నా అంటూ ఆమె ఫైర్ బ్రాండ్ గా వైసీపీలో రాజకీయాలు చేశారు. వైసీపీ తరపున మూడు సార్లు ఆమెకు టికెట్ ని పార్టీ ఇస్తే రెండు సార్లు గెలిచారు. 2024 ఎన్నికల్లో ఓటమికి చవిచూశారు.ఇదిలా ఉండగా ఓటమి తరువాత ఆమె నగరికి దూరంగా ఉంటున్నారు అన్న విమర్శలు పార్టీ క్యాడర్ నుంచి ఉన్నాయి. అంతే కాదు ఆమెకు మంత్రి పదవి ఇచ్చినా పార్టీని పటిష్టం చేసుకోలేకపోవడంతో పాటు నియోజకవర్గంలో వర్గ పోరుని పెంచడం వల్ల కూడా ఆమెకు 2024 లో తీవ్ర నష్టం వాటిల్లింది అని అంటున్నారు.ఇక పార్టీ ఓటమి తరువాత ఆమె అపుడపుడు మీడియా ముందుకు వస్తున్నారు, కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారు. కానీ అదే సమయంలో ఆమె నియోజకవర్గం మీద పెద్దగా ఫోకస్ పెట్టడం లేదు అన్న ఆలోచనతోనే అధినాయకత్వం ఆమె ప్లేస్ లో వేరొకరిని తెచ్చి రీప్లేస్ చేయడానికి సిద్ధపడుతోంది అని అంటున్నారు.

నగరి నియోజకవర్గంలో మాజీ మంత్రి దివంగత నేత టీడీపీకి చెందిన గాలి ముద్దు క్రిష్ణమనాయుడుకు మంచి పలుకుబడి



ఉంది. ఆయన మరణానంతరం కుమారులు ఇద్దరూ రాజకీయ వారసత్వం కోసం పేచీలు పడ్డారు. అయితే మొదట్లో గాలి సతీమణి సరస్వతికి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి సర్దుబాటు చేసిన చంద్రబాబు 2024 ఎన్నికల్లో గాలి భానుప్రకాష్ కి టికెట్ ఇచ్చారు.అయితే తనకు టికెట్ కావాలని పట్టుబట్టిన గాలి జగదీష్ ఏకంగా అన్న మీదనే పోటీకి సిద్ధమని ఒక దశలో ప్రకటించారు. అయితే ఎన్నికల వేళ ఎలాగోలా సర్దిచెప్పుకొని ఆయనను ఉంచారు. కానీ ఎన్నికల అనంతరం ఆయన ఇపుడు సొంత సోదరుడు ఎమ్మెల్యేనే విభేదిస్తూ వస్తున్నారు.ఈ పరిణామాలతో ఆయన వైసీపీ వైపు చూస్తున్నారు అని అంటున్నారు. తనకు 2029 ఎన్నికల్లో వైసీపీ నగరి టికెట్ ఇస్తే కనుక తాను పార్టీలో చేరుతాను అని కండిషన్ జగదీష్ పెట్టినట్లుగా తెలుస్తోంది. దానికి వైసీపీ అధినాయకత్వం అంగీకరించడంతో ఆయన ఈ నెల 12న తాడేపల్లిలో జగన్ సమక్షంలో పార్టీలో చేరుతున్నారని తెలుస్తోంది.గాలి కుటుంబానికి ఉన్న రాజకీయ పట్టుతో పాటు జగదీష్ సొంత మామ కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండడం, ఆయన మద్దతు కూడా కలసి వస్తుందని భావిస్తున్నారు. నగరిలో వైసీపీకి ఈ విధంగా బలమైన రాజకీయం ఏర్పాడుతుందని లెక్క వేస్తున్నారు.ఇవన్నీ పక్కన పెడితే నగరిలో జగదీష్ కి టికెట్ ఇస్తే అపుడు రోజా పరిస్థితి ఏమిటి అన్న చర్చ సాగుతోంది. అయితే ఆమె సేవలను పార్టీ కోసం ఉపయోగించుకుంటారని పార్టీ అధికారంలోకి వచ్చాక ఆమెకు వేరే విధంగా న్యాయం చేస్తారని చెబుతున్నారు. మరి దీనికి ఆమె ఎంతవరకూ అంగీకరిస్తారు అన్నది చూడాలి. ఒక వేళ లేడీ ఫైర్ బ్రాండ్ రోజా ఆగ్రహించి అలిగితే ఆమె ఏమి చేస్తారు అన్న చర్చ కూడా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో. మొత్తానికి నగరిలో ఫర్మ్ అంటున్నారు.


# నాడు బాబు ఇంటిపై దాడి.. నేడు జగన్ ఇంటికి రక్షణ!



**అమరావతి :**వైసీపీ హయాంలో టీడీపీ అధినేత ఇంటిపై మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు జోగి రమేష్.. తన మందతో దాడికి యత్నించిన విషయం తెలిసిందే.రాజకీయాల్లో శత్రుత్వం కాదు.. పరిణితి ఉండాలని చెప్పేందుకు.. ఇది చక్కటి ఉదాహరణ. వైసీపీ హ యాంలో ప్రతిపక్ష నాయకులను.. శత్రు వులుగా చూస్తే.. ఇప్పుడు కూటమి హయాంలో ప్రతిపక్షాన్ని ప్రత్య ర్థులుగానే పరిగణిస్తున్నారు.. తప్ప.. శత్రువులుగా చూడ డం లేదన్న విషయాన్ని తాజా ఘటన అద్దం పడుతుంది. వైసీపీ హయాంలో టీడీపీ అధినేత ఇంటిపై మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు జోగి రమేష్.. తన మందతో దాడికి యత్నించిన విషయం తెలిసిందే.టీడీపీ సీనియర్ నేత ఒకరు వైసీపీ అధినేతను దూషించారని, దానికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ.. అప్పట్లో జోగి యాగీ చేశారు. ఏకంగా..చంద్రబాబు ఇంటిపైకి దాడి చేసేందుకు కర్రల తోనూ వెళ్లారని.. టీడీపీ నాయకులు ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో సీఎంగా ఉన్న జగన్ కనీసం స్పందించలేదు. అప్పటి విపక్ష నాయకుడు, సుదీర్ఘ అనుభవం ఉన్న నేత, తండ్రి సమానుడైన చంద్రబాబు ఇంటిపై దాడిని ఖండించనూ లేదు.అదేసమయంలో అప్పటి డీజీపీతోనూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయించారు. ప్రజాస్వామ్యంలో దాడులు కూడా నిరసనేనని సవాంగ్ చెప్పడం తెలిసిందే. ఇలా.. అప్పట్లో జగన్ వ్యవహరిస్తే.. తాజాగా చంద్రబాబు మాత్రం జగన్ ఇంటికి రక్షణ పెంచారు. ఇటీవల జగన్ ఇంటి ముందు.. అగ్ని ప్రమాదం జరిగింది.

## కొత్త కోణం: హత్యకు గురైన పారిశ్రామికవేత్త రతన్ టాటా క్లాస్ మేట్

**హైదరాబాద్ :**పెను సంచలనంగా మారిన హైదరాబాద్ పారిశ్రామికవేత్త జనార్దన్ రావు హత్య ఉదంతంలో కొత్త అంశాలు వెలుగు చూస్తున్నాయి. వందలాది మందికి ఉపాధిని ఇవ్వటంతో పా టు.. భారత నేవీకి సైతం పరికరాల్ని తన కంపెనీ ద్వారా సప్లై చేసిన ఆయన.. సొంత మనమడి చేతిలో దారుణంగా హత్యకు గురి కావటం తెలిసిందే. జనార్దన్ రావు నేపథ్యం గురించి చెక్ చేసినప్పుడు.. ఆయన ఎంతో ఎత్తుకు ఎదిగినప్పటికి లోప్రొఫైల్ మెయింటైన్ చేసిన వైనం కనిపిస్తుంది. ఆసక్తికర మరో అంశం ఏమంటే.. భారతీయులు ఎంతో అభిమానించే స్వర్గీయ రతన్ టాటా.. జనార్దన్ రావులు ఇద్దరు క్లాస్ మేట్స్ మాత్రమే కాదు.. మంచి స్నేహితులు కూడా.రతన్ టాటా స్ఫూర్తితో పరిశ్రమల్ని ఏర్పాటు చేయటమే



కాదు..ఆయన మాదిరి గుప్త దానాలు ఇస్తుంటారన్న విషయం వెలుగు చూసింది. ఐఐటీ ఖరగ్ పూర్ లో ఇంజనీరింగ్ చేసిన జనార్దన్ రావుకు అక్కడే రతన్ టాటాతో పరియమైంది. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకున్న జనార్దన్ రావు.. హైదరాబాద్ లో పరిశ్రమల్ని స్థాపించటం మొదలు పెట్టారు. పటాన్ చెర్వు పారిశ్రామికవాడలో తొలితరం పరిశ్రమల స్థాపకుడిగా జనార్దన్ రావుకు పేరుంది.ఆస్తి తగాదాల్లో భాగంగా మనమడి చేతిలో దారుణంగా హత్యకు గురైన ఆయన పోస్టుమార్టం చేసిన వైద్యులు సైతం అవాక్కు అవుతున్నట్లు తెలుస్తోంది. ఇష్టం వచ్చినట్లుగా తాతను కత్తితో హతమార్చిన వైనంలో.. ఒక్క మెడపైనే 16సార్లు పొడిచినట్లుగా వైద్యులు చెబుతున్నారు. మెడ నుంచి కాలి వరకు ప్రతి భాగంలోనూ కత్తిపోట్లు ఉన్నట్లుగా తెలుస్తోంది. తాతను దారుణంగా చదువుకున్నారు.

# గన్నవరం నుంచి వంశీ ఔట్!.. వైసీపీకి త్వరలో బడా నేత?

**గన్నవరం** :వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకున్నారా? అంటే ఆ పార్టీ పరిణామాలు అవుననే చెబుతున్నాయి. వంశీ స్థానంలో పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జిగా ఓ బడా నేతకు బాధ్యతలు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం పార్టీ అధినేత జగన్ పరిశీలనలో ఉన్న ఈ విషయంపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. గన్నవరం కాబోయే ఇన్ చార్జి ద్వారా వైసీపీకి చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.గత ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ఎమ్మెల్యే వంశీ పూర్తిగా నియోజకవర్గానికి దూరమైపోయారు. మరోవైపు ఆయన టార్గెట్ గా కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో అనేక రకాల చర్యలు తీసుకుంటోంది. ప్రధానంగా వంశీతోపాటు ఆయన అనుచరులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తోంది. చంద్రబాబు సీఎం అయ్యాక ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించిన వంశీ.. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. తన అనుచరులను వరుసగా అరెస్టులు చేస్తున్నా, ఆయన ప్రశ్నించలేకపోతున్నారు. రాష్ట్రంలో ఉంటే తనను కూడా అరెస్టు చేసి జైలుకు పంపే అవకాశం ఉందనే అనుమానంతో ఆయన ఏకంగా అమెరికాకు మకాం మార్చారని అంటున్నారు.వంశీ స్థానికంగా అందుబా టులో లేకపోవడం, అరెస్టుల వల్ల వైసీపీ క్యాడర్ చల్లా చెదర వుతోందని ఆ పార్టీ అధిష్టానం గుర్తించింది. వంశీ స్థానంలో ఆ పార్టీలో వేరొకరికి



బాధ్యతలు అప్పగిద్దామన్నా, సరైన నాయ కుడు ప్రస్తుతం అందుబాటులో లేనట్లు భావిస్తోంది. దీంతో ఇతర పార్టీల నుంచి సమర్థుడైన నేత కోసం ఎదురుచూసింది. ఇదే సమయంలో ఓ ఫైర్ బ్రాండ్ వైసీపీలో చేరేందుకు ఆసక్తి చూపినట్లు సమాచారం. గత ఎన్నికల్లో గన్నవరం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని చూసిన ఆ నేతకు చివరి నిమిషంలో చాన్స్ మిస్ అయింది. దీంతో పోటీకి దూరంగా ఉండిపోవాల్సివుంది. కానీ, తన విశేష రాజకీయ అనుభవంతో గన్నవరం ఎమ్మెల్యేగా పనిచేయాలని ఆ నేత కోరుకుంటున్నారు. ఇందుకోసం సరైన వేదిక కోసం చూస్తున్నారని అంటున్నారు. అధికార టీడీపీలో స్కోప్ లేకపోవడంతో ప్రతిపక్షంపై ఆ నేత దృష్టి పెట్టినట్లు చెబుతున్నారు.వంశీ అందుబాటులో లేకపో వడ ం, రాజకీయాలపై ఆయన విముఖంగా ఉండటంతో వైసీపీ కూడా కొత్త ఇన్ చార్జి కోసం వెతుకుతుండటంతో ఆ నేత ఫ్యాన్ పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. గన్నవరంలో ఓ సామాజికవర్గ ప్రభావం ఎక్కువగా ఉండటంతో అదేవర్గం నేత కావడంతో వైసీపీ కూడా వంశీకి సరైన ప్రత్యామ్నాయంగా భావిస్తోందని చెబుతున్నారు. దీంతో ఒకటి రెండు రోజుల్లోనే గన్నవరం కొత్త ఇన్ చార్జిగా ఆ నేత రానున్నట్లు తెలుస్తోంది.వైసీపీ నుంచి నేతలు వలసలు వెళ్లిపోతుండటంతో కాంగ్రెస్ నుంచి సీనియర్లను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పీసీసీ మాజీ చీఫ్ శైలజానాథ్ ను వైసీపీలో చేర్చుకోగా, ఆయన తర్వాత పీసీసీ మాజీ ఉపాధ్యక్షురాలు సుంకర పద్మశ్రీని చేర్చుకునేలా చర్చలు జరుగుతున్నాయి. గత ఎన్నికల్లో గన్నవరం నుంచి పోటీ చేయాలని పద్మశ్రీ భావించారు. అయితే ఆమె ప్రయత్నాలకు పీసీసీ చీఫ్ షర్మిల గండికొట్టారు. దీంతో పార్టీపై అసంతృప్తితో కొన్నాళ్లుగా పద్మశ్రీ దూరంగా ఉంటున్నారు. అంతేకాకుండా షర్మిలపై ప్రతీకారం తీర్చుకోవాలని ఆమె రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో పద్మశ్రీని చేర్చుకోడానికి వైసీపీ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పద్మశ్రీ ద్వారా గన్నవరం నియోజకవర్గానికి సమర్థురాలైన మహిళా నేత లభించడంతోపాటు తనపై విమర్శలతో విరుచుకుపడుతున్న చెల్లెలు షర్మిలకు చెక్ చెప్పొచ్చని వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వన్ షాట్ టు బర్డ్ అన్నట్లు పద్మశ్రీ ద్వారా రెండు రకాల ప్రయోజనాలు ఉండటంతో ఆమెను పార్టీలో చేర్చుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని వైసీపీ అధినేత జగన్ తెలుస్తోంది.

# తాజాగా తేల్చారు టన్ను ఈ- వ్యర్థాల నుంచి ఎంత బంగారం వస్తుంది?



**హైదరాబాద్** :అంతకంతకూ పెరుగుతున్న సాంకేతికతకు తగ్గట్లే కొత్త సమస్యలు తెర మీదకు వస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచాన్ని వేధిస్తున్న సమస్యల్లో ఒకటి ఈ-వ్యర్థాలు. ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం అంతకంతకూ పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఈ వ్యర్థాల్ని ఒక కొలిక్కి తీసుకురావటం పెద్ద సమస్యగా మారింది. ఇలాంటి వేళ.. పర్యావరణానికి హాని కలగుకుండా ఈ వ్యర్థాల నుంచి బంగారాన్ని తీసే టెక్నాలజీని డెవలప్ చేయటమే కాదు.. ఈ ప్రాసెస్ లో విడుదలయ్యే కార్బన్ డైఆక్సైడ్ ను ప్రయోజనకర సేంద్రీయ పదార్థాలుగా మార్చే వీలుండేలా చేయటం మరో విశేషంగా చెబుతున్నారు. దీంతో ఈ- వ్యర్థాల బెడదతో పాటుఇటు పర్యావరణ సమస్యకు విరుగుడు లభిస్తుందని చెబుతున్నారు.అంతకంతకూ పెరుగుతున్న ఎలక్ట్రానిక్ సాధనాల వినియోగంతో వాటి వ్యర్థాలు పెరుగుతున్నాయి. ప్రతి ఏటా 62 మిలియన్ టన్నుల ఈ వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి. అందులో 20 శాతమే రీసైకిల్ అవుతున్నట్లు అంచనా. ఒక టన్ను ఈ - వ్యర్థాల్లో లభించే బంగారం .. ఒక టన్ను ముడి బంగారు ఖనిజం నుంచి అభ్యమయ్యే బంగారం కంటే పది రెట్లు ఎక్కువగా చెబుతున్నారు. ఒక అంచనా ప్రకారం 2030 నాటికి ప్రతి ఏడాది 80 మిలియన్ మెట్రిక్ టన్నుల ఈ- వ్యర్థాలు రానున్నాయి. అందుకే వాటి నుంచి స్వర్ణాన్ని వెలికి తీసే విధానాల్ని కనుగొనే కోణంలో పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ- వ్యర్థాల నుంచి బంగారాన్ని వెలికి తీసే సంప్రదాయ విధానంలో శక్తివంతమైరీన రసాయనాలను ఉపయోగించాల్సి వస్తోంది. ఇందులో సైనైడ్ వాడకం ఎక్కువ. వీటితో పర్యావరణానికి హాని కలుగుతుంది. దీనికి చెక్ పెట్టేందుకు అమెరికాలోని కార్నెల్ వర్సిటీ శాస్త్రవేత్తలు కొత్త విధానాన్ని డెవలప్ చేశారు. ఇందులో హానికారక రసాయనాల వాడకం ఉండదు. వినైల్ లింక్డ్ కోవలెంట్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్ ను రూపొందించారు.ఈ విధానంలో బంగారాన్ని 99.99 శాతం ఒడిసిపట్టే సామర్థ్యం ఉంటుంది. ఇందులో సల్ఫర్ అధికంగా ఉండటం కారణంగా చెబుతున్నారు. సల్ఫర్ కు సహజసిద్ధంగా బంగారం ఇట్టే ఆకర్షితులవుతుంది. ఎలక్ట్రానిక్ సాధనాల్లో బంగారాన్ని వినియోగించటం తెలిసిందే. సర్క్యూట్లు.. మెమరీ చిప్ లలో కనెక్టర్లుగా వాడుతుంటారు. బంగారానికి తుప్పు పట్టే గుణం లేకపోవటం.. విద్యుత్ వాహకంగా ఉండటం.. ఈ లోహాన్ని ఎలాంటి షేప్ లో అయినామార్చుకునే వెసులుబాటు ఉండటం తెలిసిందే. కొత్తగా డెవలప్ చేసిన విధానంతో ఈ-వేస్ట్ నుంచి ఎలాంటి పర్యావరణహాని లేని రీతిలో బంగారాన్ని ఉత్పత్తి చేసే ప్రక్రియ రానున్న రోజుల్లో భారీగా పెరుగుతుందంటున్నారు.

# ట్విస్ట్ ఇచ్చిన జనసేన.. కిరణ్ రాయల్ ఒంటరేనా?

**తిరుపతి:**తిరుపతి జనసేన ఇన్ చార్జి కిరణ్ రాయల్ విషయంలో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయాలని పార్టీ నేతలను ఆదేశిస్తూ ఓ కమిటీని ఏర్పాటు చేశారు. విచారణ పూర్తయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. కాగా, కిరణ్ రాయల్ తనలా ఎంతో మంది మహిళలను మోసం చేశా రని బాధితురాలు మరోమారు ఆరోపణలు గుప్పించారు.

జనసేన పార్టీ తిరుపతి ఇన్ చార్జి కిరణ్ రాయల్ కు పార్టీ షాక్ ఇచ్చింది. కోటి రూపాయల నగదు, బంగారం తీసుకుని కిరణ్ రాయల్ తనను మోసం చేశారని తిరుపతికి చెందిన ఓ మహిళ ఆరోపించిన విషయం తెలిసిందే. కిరణ్ రాయల్ తనను ఎలా వంచించాడో వివరిస్తూ ఆ మహిళ విడుదల చేసిన సెల్ఫీ వీడియో వైరల్ అవుతోంది. మహిళలకు రక్షణ కల్పిస్తామని చెబుతున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఇప్పుడు ఏం చేస్తారో చెప్పాలని ప్రతిపక్షం నిలదీసింది. దీంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు.కిరణ్ రాయల్



విషయంలో వాస్తవాలు తెలుసుకోవాలని పార్టీ నేతలను ఆదేశించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదన్న విషయం తెలియజేయాలని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని చాటి చెప్పాలని నిర్ణయించారు. సమాజానికి ప్రయోజనం లేని విషయాలను పక్కనపెట్టి ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలపై పార్టీ నేతలు దృష్టి పెట్టాలని సూచించారు.పార్టీ నిర్ణయంతో కిరణ్ రాయల్ కు దెబ్బ పడినట్లైంది. జనసేన ఆవిర్భావం నుంచి కిరణ్ రాయల్ చురుగ్గా వ్యవహరిస్తున్నారు. వైసీపీపై విమర్శలు చేయడంలో ముందుంటారు. ఇటీవల జగన్ 2.0 స్టేట్మెంట్ పైనా కిరణ్ రాయల్ విమర్శలు హైలెట్ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయనపై ఆరోపణలు రావడం పొలిటికల్ సర్కిల్స్ లో చర్చకు దారితీసింది. 2013లో కిరణ్ రాయల్ తన వద్ద డబ్బు తీసుకున్నాడని మహిళ ఆరోపిస్తుండగా, తాను ఆ డబ్బు ఎప్పుడో ఇచ్చేశానని అందుకు తగిన ఆధారాలు, వీడియో రికార్డులు తన వద్ద ఉన్నాయని కిరణ్ రాయల్ చెబుతున్నాడు. ఈ అంశంపై కోర్టులో తేల్చుకుంటానని ఆయన మీడియాకు తెలిపాడు. అయితే బాధిత మహిళ మాత్రం కిరణ్ రాయల్ వాదనను తోసిపుచ్చుతోంది. తన డబ్బు అడిగితే బెదిరిస్తున్నట్లు వాపోతోంది. కిరణ్ రాయల్ నుంచి రక్షించాలని కోరుతోంది. లేదంటే తనకు చావే శరణ్యమని వాపోతోంది. సోమవారం కూడా తిరుపతిలో మీడియా ముందుకు వచ్చిన బాధితురాలు కిరణ్ రాయల్ ఎంతో మంది మహిళలను మోసం చేశాడని ఆరోపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, చేయాలని కోరింది.

# బీజేపీ కోసమే బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించలేదు

**హైదరాబాద్:** బీజేపీకి సపోర్టు చేసేందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించలేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. యువత ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నది చెప్పారు. సోమవారం
ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోసం తాము బీసీ కులగణన చేయలేదన్నారు.చిత్తశుద్ధితో



కులగణన చేయాలనే కార్యాచరణ తీసుకున్నాం. ఎన్నికలకోసమే చేయాలనే బీజేపీ, బీఆర్ఎస్ తత్వం తమది కాదన్నారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాని. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు అందరికీ న్యాయం జరగాలనే కులగణన చేపట్టామన్నారు.

# ఆళ్ల నాని టీడీపీలోకి అఫిషియల్ ఎంట్రీ.. ముహూర్తం ఫిక్స్

**విజయనగరం జిల్లా** :మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని నేడు అధికారికంగా టీడీపీలో చేరనున్నట్టు ప్రచారం జోరందుకుంది. వైసీపీలో కీలకంగా వ్యవహరించిన ఆళ్ల నాని మూడు నెలల క్రితం పార్టీకి, ఏలూరు జిల్లా అధ్యక్ష పదవికు గుడ్ బై చెప్పారు. అప్పటినుంచి ఎవరికీ అందుబాటులో లేని ఆళ్ల నాని టీడీపీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే ఈరోజు సీఎం చంద్రబాబు సమక్షంలో ఆయన సైకిల్ ఎక్కబోతున్నారని అనుకుంటున్నారు. ఇక ఇప్పటికే టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు ఆళ్ల నాని. ఆళ్ల నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారు.గత కొన్ని నెలలుగా ఆయన టీడీపీలో చేరతారని టాక్ నడుస్తోంది. అయితే నాని చేరికపై టీడీపీ కేడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఆయన చేరికతో కేడర్‌లో మరింత అసంతృప్తి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్టీ ఆలోచనలో పడింది. దీంతో ఇప్పటికే పలుమార్లు ఆళ్ల నాని టీడీపీలో చేరిక అంశం వాయిదా పడుతూ వచ్చింది. మరోమారు నానిని పార్టీలోకి తీసుకోవాలా వద్దా అనే విషయంపై అధిష్టానం పునరాలోచనలో పడింది. కానీ మొత్తానికి ఆళ్ల నాని టీడీపీ నేతలతో చర్చలు జరపగా.. గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. ఆయనకు ఎలాంటి హామీ ఇవ్వకపోయినా.. పార్టీలో స్వచ్ఛందంగా చేరేందుకే నాని ఓకే చెప్పినట్లు సమాచారం.ఆళ్ల నానిని చేరిక అంశంపై టీడీపీలో మొదటి నుంచి చర్చ



నడుస్తూనే ఉంది. 2024 ఎన్నికల్లో ఏలూరులో 60 వేలకు పైగా మెజారిటీతో గెలిచిన టీడీపీకి వైసీపీ నాయకుల అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండగా.. టీడీపీ నేతలు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసిన ఆళ్ల నాని.. ఇప్పుడు టీడీపీలో చేరడానికి ఎలా ఓకే చెబుతామని ఏలూరులో పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆళ్ల నాని 2004, 2009 ఎన్నికల్లో ఏలూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ సమయంలో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో ఏలూరు నుంచి వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత జగన్ ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. 2019 ఎన్నికల్లో మళ్లీ ఆళ్ల నానికి ఏలూరు నుంచి వైసీపీ టికెట్ ఇచ్చారు జగన్. ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆళ్ల నాని.. జగన్ కేబినెట్‌లో డిప్యూటీ సీఎంగా రెండున్నరేళ్ల పాటూ పనిచేశారు.ఇక గత ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ స్థానానికి వైసీపీ తరపున పోటీ చేసి ఇతమి పాలయ్యారు. మొదట్లో ఆయన జనసేన పార్టీలో చేరబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ చివరకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడంతో సైకిల్ ఎక్కబోతున్నట్టు క్లారిటీ వచ్చింది. నానికి అత్యంత సన్నిహితుడు, విజయనగరం జిల్లాకు చెందిన ఓ కీలక టీడీపీ నేత అధిష్టానంతో చర్చించి తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇప్పించినట్టు తెలుస్తోంది.

# మానవత్వం చాటుకున్న హెూం మంత్రి అనిత



**పల్నాడు జిల్లా నరసరావుపేట** :ఆంధ్రప్రదేశ్ హెూం మినిస్టర్ వంగలపూడి అనిత మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతికి స్వయంగా సపర్యలు చేశారు. ఈ ఘటన పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగింది. హెూంమంత్రి శ్రీశైలం పర్యటనకు బయల్దేరి వెళ్తుండగా.. మార్గం మధ్యలో నరసం ావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ దగ్గర జరిగిన ప్రమాదాన్ని గమనించారు. వెంటనే మంత్రి అనిత తన కాన్వాయ్‌ను అపి బాధితులను పరామర్శించారు. వెంటనే ఆమె గాయపడిన యువతి దగ్గరకు వెళ్లి సహాయం చేశారు.యువతికి మంచి నీరు అందించి ధైర్యం చెప్పారు. అనంతరం వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి మంత్రి శ్రీశైలం వెళ్లారు. ప్రమాదం విషయాన్ని గమనించి బాధితులకు సహాయం చేసిన మంత్రికి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రహ్మోత్సవం ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆరుగురు మంత్రులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించనుంది. ఈ కమిటీలో మంత్రులు అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డిలు ఉన్నారు. ఈ నెల 19 నుంచి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.ఆపద అంటే క్షణం ఆగదు అమ్మతనంమానవత్వానికి మరోరూపం ఆమె దయాగుణంఅందుకే అనితమ్మకు అందుతోంది జన నీరాజనంఇక ఈ నెల 23న ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీశైలం వెళ్లనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. స్వామి, అమ్మవార్లకు చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో శ్రీశైలం మల్లన్నకు మంత్రులు పట్టు వస్త్రాలను సమర్పించేవారు. కానీ ఈసారి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అందించనుండడం చర్చనీయాంశంగా మారింది.

# తెలుగు రాష్ట్రాల నుంచి తొలి వందేభారత్ స్లీపర్

**అహ్మదాబాద్** :రైల్వేలో మరో కొత్త అధ్యయం ప్రారంభం కానుంది. సరి కొత్త టెక్నాలజీతో రూపు దిద్దుకుంటున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కేందుకు సిద్ధమయ్యాయి. వందేభారత్ రైళ్లకు దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. దీంతో, దూరపు ప్రాంతాలకు వందేభారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశ పెట్టేలా కార్యాచరణ సిద్ధం చేసారు. ఇప్పటికే ఈ రైళ్ల తయారీ .. ట్రయిల్ రన్ పూర్తయింది. తొలి విడతలో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక వందేభారత్ స్లీపర్ ప్రారంభం కానుంది. ఈ మేరకు తాజాగా రైల్వే అధికారులు రూట్ ఖరారు చేస్తూ రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు సమర్పించారు.పట్టెలెక్కేందుకు సిద్దంరైల్వే ప్రయాణీకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. ఈ మేరకు కసరత్తు తుది దశకు చేరుకుంది. దేశ వ్యాప్తంగా వందేభారత్ రైళ్లు ప్రస్తుతం 136 మార్గాల్లో నడుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అయిదు రైళ్లు కొనసాగుతున్నాయి. అయితే, వందేభారత్ స్లీపర్ కోసం తెలుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరుగుతోంది. వందేభారత్ స్లీపర్ రైళ్లు తొలి విడతగా 9 సర్వీసులు ప్రారంభించేలా నిర్ణయం చేసారు. అందులో తెలుగు రాష్ట్రాలకు ఒకటి కేటాయించేలా నిర్ణయించినట్లు సమాచారం. దీనికి సంబంధించి రూట్ పైనా స్పష్టత వచ్చింది.



ఇప్పటికే వందేభారత్ స్లీపర్ ట్రయల్ రన్ సైతం విజయవంతం అయ్యింది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ రైలును ముంబై-అహ్మదాబాద్ మార్గంలో 540 కిలో మీటర్ల దూరం ట్రయల్ రన్ నిర్వహించింది. ఈ రైళ్లలో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. మొత్తం 24 వందేభారత్ స్లీపర్ రైళ్ల కోసం ప్రస్తుతం ఆర్డర్లు ఉన్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల నుంచి తొలి వందేభారత్ స్లీపర్ రైలు విజయవాడ నుంచి అయోధ్య / వారణాసి వరకు కేటాయించాలని సూత్ర ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు.అధికారుల కసరత్తువిజయవాడ నుంచి వరంగల్ మీదుగా ప్రస్తుతం రెగ్యులర్ రైళ్లు ప్రయాణించే మార్గంలోనే వందే భారత్ స్లీపర్ ను అయోధ్య కు కేటాయించేలా నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. రాత్రి సమయం లోనే ఈ రైలు ఉండేలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ కి వందేభారత్ స్లీపర్ రైలు ప్రతిపాదన పైన తుది కసరత్తు జరుగుతోంది. రైల్వే మంత్రికి నేరుగా ఈ రైలు కేటాయింపు కోసం వినతులు వస్తున్నాయి. అయితే, తొలి విడతలో ఏ మేరకు సాధ్యం అనే అంశం పైన అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. రైల్వే అధికారులు ఈ రెండు ప్రతిపాదనల్లో ప్రయాణీకుల డిమాండ్.. రద్దీ గురించి నివేదికలు ఇవ్వనున్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది. అయితే, తొలి విడతలోనే వందేభారత్ స్లీపర్ తెలుగు రాష్ట్రాలకు కనిపిస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాతబస్తీలో భారీ అగ్ని ప్రమాదం..



**హైదరాబాద్:** పాతబస్తీలో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో నగరవాసులకు కంటిమీద కునుకులేకుండా పోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చారి నార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమ వారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి. 20 ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు అగ్నిప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్థి నష్టం భారీగానే జరిగినట్టు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ 18కి వాయిదా



**ఢిల్లీ :** పార్టీ ఫిరాయించిన 10మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో మూడు వేర్వేరు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఇవాళ ఆ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కే.వినోద్ చంద్రన్ ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టంది. వాదనల సందర్భంగా ఒక ఎమ్మెల్యే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది.. కాంగ్రెస్ పార్టీలో చేరి ఎంపీగా పోటీ చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. మిగతా ఎమ్మెల్యేల తీరుకు కూడా కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో అసెంబ్లీ కార్యదర్శి తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ ఎమ్మెల్యేలపై అనర్హతకు రీజనబుల్ టైమ్ కావాలని అభ్యర్థించారు. అందుకు కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే 10 నెలల సమయం గడిచిందని.. అది రీజనబుల్ టైం కాదా అని ప్రశ్నించింది. అందుకు ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. తమ నిర్ణయాన్ని తెలిపేందుకు మరో నాలుగైదు రోజులు సమయం ఇవ్వాలని కోర్టును కోరారు. దీంతో తదుపరి విచారణను ఈనెల 18కి వాయిదా వేశారు.

# త్రివేణి సంగమం ఘాట్ లో మంత్రి కోమటిరెడ్డి పుణ్య స్నానం



**ప్రయాగ రాజ్ :** ప్రయాగరాజ్‌లో వైభవంగా జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ నేపథ్యం లో త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. సంగం ఘాట్‌లో మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు. .తాజాగా ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. . అనంతరం అక్కడి ఘాట్‌లలో ప్రత్యేక పూజలు చేశారు. నేటి ఉదయం 5 గంటల 10 నిమిషాలకు ప్రయాగరాజ్‌లోని సంగం ఘాట్‌లో మంత్రి పుణ్యస్నానం గావించారు.తెలంగాణ సుభిక్షంగా ఉండాలని సంగం ఘాట్‌లో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు మంత్రికి వేద ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం బడే హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ఆంజనేయస్వామికి మంత్రి కోమటిరెడ్డి మొక్కులు సమర్పించారు. మంత్రికి తీర్థ ప్రసాదాలు అందించి పూజారులు ఆశీర్వదించారు.

# గీత కార్మికులకు లక్కీ డిప్ లో మద్యం దుకాణాల కేటాయింపు



**కర్నూలు జిల్లా :** కర్నూలు జిల్లా పరిధిలోని గీత కార్మికులకు రిజర్వేషన్ కల్పించిన 10షాపులకు, జిల్లా కలెక్టర్ అనుమతితో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించగా, మొత్తం 133 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో దరఖాస్తు రూపంలో 62, ఆన్ లైన్ ద్వారా 73మొత్తం 133 దరఖాస్తులు దాఖలయ్యాయి. వీటిలో 111 గౌడ ఉపకులస్తులు దాఖలు చేశారు.పై వాటిని జిల్లా ప్రోహిబిషన్, ఎక్సయిజ్ అధికారులు పరిశీలన చేసి సోమవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించి 10షాపులను సక్సెస్ ఫుల్ అప్లికేంట్స్ లను ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో కర్నూలు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రాజశేఖర్ గౌడ్, రామక్రిష్ణరెడ్డి, జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్ అధికారులు

# దేశంలో అవధులు దాటిన రాజ్యహింస ప్రొ.హరగోపాల్




**కర్నూల్ :** దేశంలో నలు మూలలా ఫాసిజం విస్తరించిందని, తద్వారా రాజ్యహి ంస అవధులు దాటిందని ప్రొఫెసర్ హరగో పాల్ అన్నారు. కర్నూలు నగరంలో నిర్వహి ంచిన విరసం సాహిత్య పాఠశాల బహిరంగ సభకు ఆయన ప్రధాన వక్తగా హాజర య్యారు. రచయితల దృక్పథంలో మార్పు రావడం కాదని, ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. భారతీయ సమాజంలో అంబేద్కర్ తర్వాత గొప్ప మేధస్సు కలిగిన వ్యక్తిగా వరవరరావ్ కనపడతాడని, సాహిత్యంలో ప్రధాన భూమిక పోషించి ఉంటే ఆయనకు జ్ఞానపీఠ పురస్కారం వచ్చేదన్నారు. విప్లవోద్యమం నిర్మించేవారు ఎవరు అన్నప్పుడు విలువలకు, నిజాయితీ, త్యాగాలు చేసి ఆచరణలో చూపేవారన్నారు. దీనికి ఉదాహరణగా సాయిబాబాని పేర్కొనవచ్చన్నారు. గ్రామస్సి తర్వాత అంత గొప్ప మేధస్సు కలిగిన వ్యక్తి భారతీయ సమాజంలో ఎవరైనా ఉన్నారంటే ఆయన సాయిబాబా మాత్రమేనన్నారు. గ్రాంసీ జీవితానికి సాయిబాబా జీవితానికి సారూప్యత ఉందన్నారు. అందుకే సాయిబాబా పట్ల డాక్టర్స్ కు, న్యాయమూర్తులకు, గవర్నర్లకు సానుభూతి ఉండేదన్నారు. రచయితలు సామాన్య జనానికి సాహిత్యం తీసుకెళ్లడంలో మనం వెనకబడ్డామని అర్థమవుతుందన్నారు.మన భాషలో మార్పు రావాలన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బయటకు రాని ఆసక్తికర అంశాలు



**ఢిల్లీ :**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. ఓట్ల లెక్కింపు వేళ.. చీపురు పార్టీని కమలం ఊడ్చేసిందన్న వాదనలు వినిపించాయి. అయితే.. ఫలితాలు పూర్తిగా వెల్లడైన తర్వాత.. ఆయా పార్టీలు సాధించిన సీట్లు.. వాటి మెజార్టీలు.. అభ్యర్థులు సాధించిన అధిక్యతలు.. గత ఎన్నికల ఫలితాల్లో రెండు పార్టీల మధ్య ఉన్న వ్యత్యాసం.. తాజాగా చోటు చేసుకున్న మార్పులు లాంటి అంశాలపై ఫోకస్ చేస్తే.. ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తాయి.ఎన్నికల్లో విజయం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ.. బీజేపీ రెండూ హోరాహోరీగా తలపడిన విషయం అర్థమవుతుంది. సీట్ల పరంగా చూస్తే.. బీజేపీ భారీగా సీట్లను సొంతం చేసుకున్నట్లు కనిపించినా.. ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమి తక్కువ రేంజ్ లోనే ఎదురైన వైనం అర్థమవుతుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో తాజా ఫలితాల్ని విశ్లేషిస్తే.. తక్కువ మెజార్టీతో బీజేపీ విజయం సాధించిన విషయం అర్థమవుతుంది. అలా అని బీజేపీ విజయాన్ని చూపించాలన్నది మా ఉద్దేశం కాదు. ఎన్నికల ఫలితాల్ని చూసినపప్పుడు.. గణాంకాల లోతుల్లోకి వెళ్లినప్పుడు ఉండే వ్యత్యాసాలు ఎంత ఆసక్తికరంగా ఉంటాయన్నది ఢిల్లీ ఫలితాల్ని విశ్లేషిస్తే అర్థమవుతుంది. 2020తో పోలిస్తే తక్కువ మెజార్టీతో విజయం సాధించిన వైనం కనిపిస్తుంది. పది వేల కంటే తక్కువ మెజార్టీతో పార్టీలు విజయం సాధించిన స్థానాలు 24. అదే 2020 ఎన్నికల్లో వీటి సంఖ్య 15 మాత్రమే. ఈ 24 స్థానాల్లో బీజేపీ గెలిచినవి 16 కాగా.. ఆప్ కు దక్కినవి 8 మాత్రమే. అంటే.. తక్కువ మెజార్టీతో విజయాన్ని సాధించిన బీజేపీ అధికారపక్షంగా అవతరిస్తే.. తక్కువ మెజార్టీతో ఓడిన స్థానాల్ ఆమ్ ఆద్మీ పార్టీకి అధికారాన్ని దూరమయ్యేలా చేవాయి.2020 ఎన్నికల్లో 33 స్థానాల్లో 10 వేలకు మించిన మెజార్టీ రాగా.. ఈసారి 29 స్థానాలకు తగ్గింది. ఈ ఎన్నికల ఫలితాల గణాంకాల్ని చూస్తే.. 13 అసెంబ్లీ స్థానాల్లో 5 వేల లోపు ఓట్ల మెజార్టీ నమోదైంది. అదే సమయంలో భారీ మెజార్టీతో గెలిచిన స్థానాలు తగ్గాయి. 2020 ఎన్నికల ఫలితాల్లో 22 స్థానాల్లో 25వేలకు మించిన మెజార్టీతో అభ్యర్థులు విజయం సాధిస్తే.. ఈసారి అది 17 స్థానాలకే పరిమితమైంది.అతి తక్కువ ఓట్ల మెజార్టీతో విజయాన్ని సొంతం చేసుకున్న బీజేపీ అభ్యర్థుల్ని చూస్తే.. సంగం విహార్ నియోజకవర్గంలో బీజేపీ నేత చందన్ కుమార్ చౌదరి కేవలం 344 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.అదే విధంగా త్రిలోక్ పురీలో 392 ఓట్లు.. జంగ్ పురాలో 675 ఓట్ల మెజార్టీతోనే బీజేపీ అభ్యర్థులు గట్టెక్కారు. 2020లో 5 వేల లోపు మెజార్టీలు 7 కాగా.. ఈసారి పదిగా నమోదయ్యాయి. మొత్తంగా ఈ గణాంకాల్ని చూసినప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బీజేపీ - ఆమ్ ఆద్మీ పార్టీ మధ్య హోరాహోరీగా సాగినట్లుగా అర్థమవుతుంది. ఇదంతా చూసినప్పుడు కాంగ్రెస్ తో ఆమ్ ఆద్మీ పార్టీ కానీ పొత్తు పెట్టుకుంటే.. ఆశ్చర్యకర ఫలితాలు వెలువడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఉండేది కాదేమో అన్న అభిప్రాయం వ్యక్తం కాక మానదు.

# షేర్ మార్కెట్లో టిప్స్ పేరుతో రూ.104 కోట్లు కొల్లగొట్టిన 'ట్రేడింగ్ క్వీన్'



**మహారాష్ట్ర :**కాసిన్ని మాటలు.. మరికాస్త క్రియేటివిటీ..వీటికి తోడుగా నమ్మినోళ్లను ముంచే హుషారు లాంటి 'సుగుణాలు' ఉంటే ఇంకేం? ఇలాంటివన్నీ పుణికి పుచ్చుకున్న అస్మితా పటేల్ పై తాజాగా సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) బ్యాన్ షాకిచ్చింది. ఇంతకూ ఆమె చేసిన తప్పేమంటే.. ఒకటా రెండా.. వేలాది మందికి ట్రేడింగ్ లో ఆన్ లైన్ టిప్స్ ఇస్తానని.. తాను ఇచ్చిన సలహాలతో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేసి భారీగా సంపాదించేయొచ్చన్నమాటలు చెప్పేసి ముంచేసింది. గ్లోబల్ స్కూల్ ఆఫ్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి దానికి డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.ఆమె మాటల్ని నమ్మేసిన వారు.. ఆమె చెప్పే టిప్స్ ను ఫాలోకావటం.. ఆమె నేర్పే కోర్సుల కోసం భారీగా చెల్లింపులు జరిపారు. అయితే.. అమ్మగారి టిప్స్ ను ఫాలో అయి.. భారీగా నష్టాల్ని చవిచూశారు. దీంతో ఆమెపై సెబీకి పెద్దఎత్తున ఫిర్యాదులు చేశారు. టిప్స్ పేరుతో అస్మితా పటేల్ కొల్లగొట్టిన మొత్తం ఎంతో తెలుసా? దగ్గర దగ్గర రూ.104 కోట్లుగా చెబుతున్నారు. మహారాష్ట్రలోని నవీ ముంబయికి చెందిన ఆమె సంప్రదాయ గుజరాతీ కుటుంబానికి చెందిన వారిగా చెబుతారు.తనకు పదిహేడేళ్ల ట్రేడింగ్ అనుభవం ఉందని.. పదేళ్లకు పైగా బోధనా నైపుణ్యం ఉందని చెప్పే ఆమె.. తనకు బోలెడన్ని అవార్డులు వచ్చినట్లుగా చెబుతారు. తన గురించి తాను గొప్పగా చెప్పుకునే తీరుకు పడిపోయిన ఆన్ లైన్ జనాలు ఆమెను సోషల్ మీడియాలోని పలు వేదికల్లో భారీగా ఫాలో అవుతుంటారు. ఆమె నిర్వహిస్తున్న యూట్యూబ్ చానల్ కు 5.26 లక్షల సబ్ స్క్రైబర్లు.. ఇన్ స్టాలో 2.9 లక్షల ఫాలోవర్లు.. ఫేస్ బుక్ లో 73వేలు.. లింక్డిన్ లో 1900 మంది.. ఎక్స్ లో 4200 మంది ఫాలోవర్లు ఉన్నారు.తన గురించి తాను గొప్పలు చెప్పుకోవటంలో ఆమెకు సాటి రారు. తన గురించి చెప్పుకుంటూ.. "షీవోల్ఫ్ ఆఫ్ ది స్టాక్ మార్కెట్' గా చెప్పుకుంటారు. అంతేకాదు..ఆప్షన్స్ క్వీన్ గా ప్రచారం చేసుకునే ఆమె.. దాదాపు లక్ష మంది స్టూడెంట్లకు.. పెట్టుబడిదారులకు ట్రేడింగ్ సలహాలు ఇచ్చింది. ఆమెపై వెల్లువెత్తిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన సెబీ ఆమెపై బ్యాన్ విధించటమే కాదు.. కోర్సు ఫీజులకింద వసూలు చేసిన రూ.53 కోట్లు సంబంధిత ఇన్వెస్టర్లకు తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. మరేం జరుగుతుందో చూడాలి. చూస్తూ.. చూస్తూ.. అంత భారీ మొత్తాన్ని ఈ టిప్స్ క్వీన్ తిరిగి ఇచ్చేస్తుందా? అన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 20 ఏళ్లలో భారత్ కు భారీగా రానున్న విమానాలు




**అమెరికా :**దేశీయంగా యమా వేగంగా దూసుకెళుతున్న పరిశ్రమల్లో విమానయాన రంగం ఒకటి. గడిచిన పదేళ్లలో దేశీయంగా ప్యాసింజర్ విమానాల సంఖ్య భారీగా పెరిగింది. 2014లో కేవలం 400 విమానాలు మాత్రమే ఉన్న భారత విమానయాన రంగం ఇప్పుడు అందుకు భిన్నంగా 644 విమానాలకు చేరుకుంది. అంతకంతకూ డెవలప్ అవుతున్న ఈ రంగంలోని అవకాశాన్ని మరింతగా అందిపుచ్చుకునేందుకు వీలుగా.. పౌర విమానయాన సంస్థలు భారీగా విమానాల్ని కొనుగోలు చేసేందుకు ముందుకు రావటమే కాదు.. భారీగా ఆర్డర్లు ఇచ్చేయటం తెలిసిందే.తాజాగా అమెరికాకు చెందిన దిగ్గజ విమాన తయారీ సంస్థ బోయింగ్ ఒక రిపోర్టును విడుదల చేసింది. దీని ప్రకారం రానున్న 20 ఏళ్లలో భారత్ తో పాటు.. దక్షిణాసియా మార్కెట్ కు ఎన్ని విమానాలు అవసరమవుతాయన్న అంశాన్ని లెక్కించింది. దీని ప్రకారం రానున్న 20 ఏళ్లలో కొత్తగా 2835 విమానాలను సమకూర్చుకోనున్నట్లుగా అంచనా వేశారు. వీటిలో న్యారో బాడీ విభాగంలో 2445 విమానాలు.. వైడ్ బాడీ సెగ్మెంట్ లో 370 విమానాల డిమాండ్ ఉండొచ్చని పేర్కొన్నారు.మరోవైపు పెరుగుతున్న పౌర విమాన ప్రయాణాల నేపథ్యంలో భారతీయ ప్రయాణికుల అవసరాల్ని తీర్చేందుకు 3800 కంటే ఎక్కువ విమానాల అవసరం ఉందన్న వాదన వినిపిస్తోంది. ఈ వాదనకు బలం చేకూరేలా దేశీయ పౌర విమానయాన సంస్థలు వివిధ సంస్థలకు ఇచ్చిన విమాన ఆర్డర్లను ఉటంకిస్తున్నారు. దేశీయ మార్కెట్ లో తిరుగులేని స్థానాన్ని సొంతం చేసుకున్న ఇండిగో.. ఆ తర్వాతి స్థానంలో ఉన్న ఎయిర్ ఇండియా..అకాశ సంస్థలు 1620 విమానాల్ని ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చి ఉండటం తెలిసిందే. వీటిని షెడ్యూల్ ప్రకారం డెలివరీ చేయనున్నారు.దేశీయంగా చూస్తే విమానయాన రద్దీని కలిగి ఉన్న విమానాశ్రయాల్ని చూస్తే.. ఢిల్లీ.. ముంబయి.. బెంగళూరు.. హైదరాబాద్ లు ఉన్నాయి. దేశీయ విమాన సర్వీసుల్లో ఇండిగో మార్కెట్ షేర్ 64.4 శాతం కాగా.. ఎయిర్ ఇండియా 26.4 శాతం.. అకాశ 4.6 శాతం, స్పైస్ జెట్3.3 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇదిలా ఉండగా.. దేశీయంగా రానున్న ఐదేళ్లలో కొత్తగా ఏర్పాటు చేసే విమానశ్రయాల సంఖ్య పెరగనుంది.రానున్న ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం దేశీయంగా 50 కొత్త ఎయిర్ పోర్టుల్ని ఏర్పాటు దిశగా ప్రయత్నిస్తోంది. గడిచిన పదేళ్లలో విమానాశ్రయాల సంఖ్య రెండింతలు పెరగటం గమనార్హం. ప్రస్తుతం 137 విమానాశ్రయాలు ఉన్నాయి. వీటిల్లో 34 అంతర్జాతీయ విమానాశ్రయాలు.. 81 దేశీయ విమానాశ్రయాలు.. 23 సివిల్ ఎన్ క్లేవ్ లతో పాటు 10 కస్టమ్స్ ఎయిర్ పోర్టులు ఉన్నాయి.

# కుంభమేళా అలెర్టు: 300 కి.మీ. మేర ట్రాఫిక్ జామ్‌లు



**ప్రయాగ రాజ్ :**ఆదివారం ఒక్క రోజులో సాయంత్రానికి ఒకటిన్నర కోట్ల మంది భక్తులు ప్రయోగ్ రాజ్ కు చేరుకున్నట్లుగా అధికారులు చెబుతున్నారు.మహా కుంభమేళా మొదలై దగ్గర దగ్గర నెల రోజులు కావొస్తోంది. సరిగ్గా చెప్పాలంటే 29 రోజులు. మరికొద్ది రోజులు మాత్రమే సాగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలు పంచుకోవటానికి దేశ విదేశాల నుంచి కోట్లాది మంది ప్రయోగ్ రాజ్ దారిన పడుతున్నారు. ప్రముఖులు.. సెలబ్రిటీలు.. వాళ్లు వీళ్లు అన్న తేడా లేకుండా మహా కుంభమేళాకు హాజరు కావటం ద్వారా జీవితకాల అనుభవాన్ని సొంతం చేసుకోవటానికి తపిస్తున్నారు. దీంతో.. కుంభమేళాకు వచ్చే వారి సంఖ్య అంతకంతకూ ఎక్కువ అవుతోంది. ఆదివారం ఒక్క రోజులో సాయంత్రానికి ఒకటిన్నర కోట్ల మంది భక్తులు ప్రయోగ్ రాజ్ కు చేరుకున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. కనుచూపు మేర జనసంద్రంతో ఆ ప్రాంతం మొత్తం కిక్కిరిసిపోయిన పరిస్థితి. ఇదిలా ఉండగా.. మహా కుంభమేళా కార్యక్రమంలో పాలు పంచుకోవటానికి వెళ్లే భక్తులతో ఆయా రహదారులు భారీగా బారులు చేరుతున్న పరిస్థితి. దీంతో.. ప్రయాగ్ రాజ్ చేరుకునే అన్ని మర్గాలు వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి.ఎడతెరపి లేకుండా వస్తున్న వాహన సముదాయంతో ఆయా రహదారులు భారీ ట్రాఫిక్ జాంలు ఎదుర్కొంటున్నాయి. ఆదివారం ఒక్క రోజునే సుమారు 200 - 300 కి.మీ. మేర ట్రాఫిక్ జామ్ అయిన విషయాన్ని చెబుతున్నారు. దీంతో.. గంటల కొద్దీ భక్తులు తమ వాహనాల్లో రోడ్ల మీదనే ఉండిపోవాల్సిన పరిస్థితి. కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తుల్ని.. వారి వాహనాల్ని క్రమపద్ధతిలో పంపే విషయంలో పోలీసులు కిందా మీదా పడుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా మధ్యప్రదేశ్ లోనే వేలాది వాహనాల్ని ఆపేస్తున్నారు.ఉత్తరప్రదేశ్ నుంచి అధికారుల క్లియరెన్సు తర్వాత మాత్రమే మధ్యప్రదేశ్ నుంచి వాహనాల్ని అనుమతిస్తామని చెప్పటం చూస్తే.. కుంభమేళాకు జనవరద ఏ రేంజ్ లో ఉందో ఇట్టే అర్థమవుతుంది. ప్రయాగ్ రాజ్ - కాన్పూరు, ప్రయాగ్ రాజ్ - లక్నో, ప్రయాగ్ రాజ్ - వారణాసి - మిర్జాపుర్, ప్రయాగ్ రాజ్ - రేవా వెళ్లే నేషనల్ హైవేల్లో మూడు రోజులుగా తీవ్రమైన రద్దీ కొనసాగుతోంది. పలువురు ప్రయాణికులు మీడియాతో మాట్లాడుతూ.. 48 గంటలుగా ట్రాఫిక్ లోనే చిక్కుకుపోయిన విషయాన్ని పలువురు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ కు వెళ్లే భక్తులు ఎవరైనా సరే.. రియల్ టైంలోని పరిస్థితుల గురించి సమాచారాన్ని పక్కాగా సేకరించిన తర్వాతే ప్లాన్ చేసుకోవటం మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# డంపింగ్ యార్డ్ ఒద్దు అని అరవరోజు పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా నిరసన గళం

**గుమ్మడిదల మండల కేంద్రం లో మహిళలలు,నాయకులు యువకులు, పలు సంఘ నాయకులు జేపీసీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక ర్యాలీ**

**డంపింగ్ యార్డ్ పనులు ఆపే వరకు పోరాటం అగదని జేపీసీ నాయకుల పిలువు**









**గుమ్మడిదల :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో మరియు నల్లవల్లి,కొత్తపల్లి గ్రామాల్లో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు.ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం అనే నినాదంతో వీధి వీదికి తిరుగుతూ తమ నిరసన వ్యక్తం చేశారు ఇందులో భాగంగా ర్యాలీలో మహిళలు రైతులు యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా అత్యధిక సంఖ్యలో పాల్గొని డంపింగ్ యర్డు ఒద్దు అని నినాదలు చేస్తూ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు డంపింగ్ యార్డ్ నుండి మా ప్రాంత ప్రజలను భవిష్యత్తు తరాలను కాపాడాలని డంపింగ్ యార్డ్ వల్ల మా పిల్లలా భవిష్యత్తును కోల్పోతామని, మండల వ్యాప్తంగా వ్యవసాయన్ని నమ్ముకున్న వారు వేల సంఖ్యలో ఉన్నారని అన్నారు ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకోని తమకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు లేని పక్షంలో డంపింగ్ యార్డ్ నిర్ములించే వరకు ఉద్యమం ఆపమని ముందు ముందు భారీ ఎత్తున్న ఉద్యమిస్తామని తేల్చి చెప్పారు లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి లెటర్ ద్వార నివేదిక అందే విధంగా జేపీసీ వారు ఏర్పాటు చేశారు.

# విజయవంతంగా సాగిన స్వదేశీ మేళా 5 కె రన్...





**కరీంనగర్ :** కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 11 నుండి 16వ తారీకు వరకు నిర్వహించ తలపెట్టిన స్వదేశీ మేళా ప్రోగ్రాం విజయవంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణకై సోమవారం రోజున పట్టణంలో నిర్వహించిన 5 కె రన్ దిగ్విజయంగా కొనసాగింది. ఇట్టి ర్యాలీ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ , కోర్టు సర్కిల్ , ఐబి చౌరస్తా, గీత భవన్ , ప్రతిమ మల్టీప్లెక్స్, కలెక్టరేట్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు కొనసాగింది. సుమారుగా 1400 మంది ఇట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన పిటిసి ప్రిన్సిపల్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ సుంకరి మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి చేపట్టిన మహత్తర కార్యక్రమం స్వదేశీ మేళాను సక్సెస్ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. స్వదేశీ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కంపెనీలు కూడా ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసినప్పుడే దేశం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ జి, స్వదేశీ మేళా బాధ్యులు చెలిమెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ ముక్క హరీష్ బాబు, మాధవరావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో 'ఆమె'ను ప్రోత్సహించలేమా !

**(11 ఫిబ్రవరి "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం" సందర్భంగా)**

నేటి అత్యాధునిక డిజిటల్-ఏఐ యుగంలో యువత అవకాశాలకు హద్దులు లేకుండా పోతున్నాయి. సైన్స్, టెక్నాలజీ రంగాలు కొత్తపుంతలు తొక్కుతూ భూమిని కుగ్రామంగా మార్చి వేశాయి. నేటి విద్యావంతులు, వృత్తిపరమైన నిపుణులు, టెక్నోక్రాట్లు దినదినం నూతన ఆవిష్కరణలు, విలక్షణ ఆలోచనల తో సరి కొత్త ప్రపంచాన్ని రుచి చూపిస్తున్నారు. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో పురుషులు, కళాశాల యువకులు మాత్రమే అధికంగా ఉండడం, మహిళలు/బాలికల సంఖ్య అతి తక్కువగా ఉండడంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరగవలసిన ప్రగతి నమోదు కావడం లేదు. ప్రకృతిలో సగం అయిన మహిళాశక్తియుక్తులను కూడా ఈ రంగంలో వినియోగిస్తే సత్వర సత్ఫలితాలు వస్తాయని గమనించాలి. నేడు విద్యాలయాల్లో సైన్స్-టెక్నాలజీ విద్యను అభ్యసించే బాలికలు, యువతుల సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. ఈ మధ్య కాలంలో సైన్స్ చదివే బాలికలు, యువతుల సంఖ్య కొంత వరకు పెరిగినా సాధించాల్సింది చాలా ఉందని గమనిస్తూ వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించడం అవసరం అని తెలుసుకోవాలి.

**సైన్స్-టెక్నాలజీలో 33 - 35 శాతం మాత్రమే మహిళలు :** ప్రపంచ తొలి మహిళా నోబెల్ పురస్కార గ్రహీత మేడమ్ క్యూరీ, రసాయనశాస్త్రంలో తొలి డాక్టరేట్ పొంది భారతీయ పరిశోధకురాలు అసిమా చటర్జీ లాంటి కొందరు మహిళలు సైన్స్ లోతులను చూసి తమ వంతు పరిశోధన ఫలితాలను ప్రపంచానికి అందించడం చూసాం. మేడమ్ క్యూరీ రెండు నోబెల్ బహుమతులను పొందిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు. సైన్స్ రంగంలో వెలుగొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి ప్రపంచ వనితలు సైన్స్ రంగాన్ని ఎంచుకొని మహోన్నత శిఖరాలను తాకే విధంగా తమ వైజ్ఞానిక పరిణతిని ప్రదర్శించాలనే సందేశం ఇవ్వడానికి, నేటి బాలికలు/యువతులను సైన్స్ వైపు ఆకర్శించడానికి ఐరాస-యూనిసెఫ్ చొరవతో 2015 నుంచి ప్రతి ఏట "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవాన్ని" పాటించడం కొనసాగుతున్నది. పాఠశాలలో బాలికలు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు, తల్లితండ్రులు, పౌర సమాజం, శాస్త్ర సాంకేతిక శాస్త్రజ్ఞుల సంఘాలు, ప్రభుత్వాలు, సంబంధిత వర్గాలు ఐక్యతతో నడుంబించి బాలికలు/యువతుల దృష్టిని "స్టెమ్- ఎస్‌టిఈఎం" - సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమాటిక్స్ రంగాల వైపు మరల్చే ప్రయత్నాలు చురుకుగా చేయడం ద్వారా మరింత వేగంగా వైజ్ఞానిక పరిశోధన ప్రగతి నమోదు అవుతుందని ప్రచారం చేయడం జరగాలి. నేడు 33 శాస్త్రం మహిళా శాస్త్రజ్ఞులు, 35 శాతం బాలికలు/యువతులు స్టెమ్ రంగంలో కొనసాగుతున్నారని, దీనిని 50 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని పురుషాధిక్య సమాజం బేషరతుగా ఒప్పుకోవాలి.

**సైన్స్-టెక్నాలజీ రంగంలో 'ఆమె' నైపుణ్య గళం విందాం :**
సైన్స్-టెక్నాలజీ (స్టెమ్) రంగంలో లింగ సమానత్వ సాధన సాకారం కావడానికి కావలసిన ప్రచారం, తగు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రతి ఏట11 ఫిబ్రవరిన "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం" నిర్వహిస్తున్నారు. 2025 నిర్వహిస్తున్న 'సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం' ఇతివృత్తంగా "సైన్స్-టెక్నాలజీ రంగా తలుపులు తెరిచి 'ఆమె' గళం విందాం" అనే అంశాన్ని తీసుకొని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. 1901 నుంచి 2024 వరకు 1,012 మంది శాస్త్రజ్ఞులు నోబెల్ బహుమతులను పొందగా, అందులో 64 మంది మాత్రమే మహిళా శాస్త్రవేత్తలు ఉండడం విచారకరం. ఇప్పటి వరకు సైన్స్ రంగాల్లో 976 (28 సంస్థలు అదనం) మంది సైంటిస్టులు నోబెల్ బహుమతులు పొందగా, అందులో 25 మంది మాత్రమే మహిళలు ఉండడం గమనార్హం. మెడిసిన్ రంగ నోబెల్ బహుమతుల్లో 5.6 శాతం, రసాయన శాస్త్రంలో 4.1 శాతం భౌతికశాస్త్రంలో 1.8 శాతం మహిళలు మాత్రమే ఉండడం సోచనీయం. ఈ గణాంకాలు మన ప్రస్తుత పురుష సమాజ కర్తవ్యాన్ని వేలెత్తి చూపుతున్నాయి. నేటి పౌర సమాజం, ముఖ్యంగా పురుష పుంగవులు తగిన చొరవను చూపుతూ బాలికలను, యువతులను స్టెమ్ రంగాల వైపు ఆకర్షించడం జరగాలి. 'మహిళలకు సైన్స్ అవసరం' కన్న 'సైన్స్‌కు మహిళలు అవసరం' అనే నినాదాన్ని నిజం చేయాలి. సైన్స్-టెక్నాలజీ రంగం మహిళలకు తగినది కాదనే దురభిప్రాయాన్ని చెరిపేసి, చిన్న ప్రయోగశాల నుంచి అనంత అంతరిక్షం వరకు మహిళలు ఎదగడం చూద్దాం.సైన్స్-టెక్నాలజీ రంగాలకు బాలికలు, యువతులను ఆకర్షిస్తూ, తగు స్కాలర్‌షిప్స్ అందిస్తూ, మహిళా వైజ్ఞానిక శాస్త్రవేత్తల ప్రగతిని గుర్తిస్తూ ముందుకు సాగుదాం. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో 'ఆమె' మేధో సంపత్తిని పెట్టుబడిగా పెడదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# అంతర్జాల వరమే కాదు, శాపం కూడా కావచ్చు !

**(11 ఫిబ్రవరి "సురక్షిత అంతర్జాల దినం" సందర్భంగా)**



ఆధునిక మానవుడు అంతర్జాల వలయంలో మునిగి తేలుతున్నాడు. స్మార్ట్‌ఫోన్ రాకతో అతి సామాన్యుల ముంగిట్లో కూడా ఇంటర్నెట్ ప్రవేశించింది. మితిమీరిన వాడకంతో ఇంటర్నెట్ దురలవాటు బారిన కూడా యువత, పిల్లలు పడడం చూస్తున్నాం. అంతర్జాల రాకతో విశ్వ విజ్ఞానం మన అరచేతిలో ఇమిడి పోయింది. అంతర్జాలంతో అసంఖ్యాక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దాని పట్ల జాగ్రత్తగా ఉండని యెడల పలు ప్రమాదకర నష్టాలు కూడా మన అనుభవంలోకి వస్తున్నాయి. అంతర్జాలాన్ని వినియోగిస్తున్న నెటిజెన్లు పలు సందర్భాల్లో ప్రతికూల అనుభవాలు, సైబర్ బుల్లీయింగ్, తిట్ల దండకాలు, అక్రమ వినియోగాలు, అసభ్యకర అవమానకర మాటలను వినవలసి వస్తున్న వేళ సురక్షిత ఇంటర్నెట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది.

**అందరం ఏకమై సురక్షితంగా అంతర్జాలాన్ని వాడుకుందాం :**
అంతర్జాలం వాడడం తప్పనిసరి అవుతున్న దాని పట్ల కనీస పరిజ్ఞానం, తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరం అవుతున్న వేళ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించుకునే మార్గాలను అవగాహన పరచడానికి 2004 నుంచి ప్రతి ఏట 11 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "సురక్షిత అంతర్జాల దినం" లేదా "సేఫర్ ఇంటర్నెట్ డే"పాటించడం ఆనవాయితీగా మారింది. నేటి సమాజంలో విద్యాలయాలు, కుటుంబాలు, బంధు మిత్రులు, సహచర వర్గాలు, పౌర సమాజాల్లో సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో ప్రజలకు, విద్యార్థులకు తెలుపవలసిన అవసరం వచ్చింది. ఆన్‌లైన్‌లో గౌరవంగా మాట్లాడడం, సత్ప్రవర్తనతో వినియోగించడం, సహానుభూతి ప్రదర్శించడం, హానికరమైన చర్యలకు దూరంగా ఉండడం లాంటివి మనం ఆచరణలో పెట్టాలి. సురక్షిత అంతర్జాల దినం-2025 ఇతివృత్తంగా "అందరు కలిసి సురక్షిత అంతర్జాలాన్ని నిర్మించుకుందాం" అనబడే అంశాన్ని తఈసుకున్నారు.

**పధాన ఆన్‌లైన్ మోసాలు :**
అంతర్జాల ప్రధాన దుర్వినియోగాల్లో సైబర్ బుల్లీయింగ్, ఫిషింగ్ స్కామ్, డాటా బ్రీచించింగ్, అనధికారిక చొరబాట్లు, మాల్‌వేర్, ఆన్‌లైన్ గ్రూమింగ్, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, ఆన్‌లైన్ ప్రిడేటర్స్, సెక్స్టింగ్, రాన్‌సమ్‌వేర్, సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు, ఆన్‌లైన్ అప్పుల వేధింపులు, వ్యక్తిగత సమాచారాన్ని దోచేసి వేధించడం లాంటి పలు అంశాల పట్ల తగు జాగ్రత్తగా ఉండడం అనివార్యం అయ్యింది. వీటి పట్ల అవగాహనలేని యెడల పలు చిక్కులను ఎదుర్కోవలసి వస్తుందని తెలుసుకోవాలి. అంతర్జాల కత్తికి రెండు వైపుల పదను ఉంటుంది. ఇంటర్నెట్ ఓ అద్భుత వరమే కాదు, అజాగ్రత్తగా ఉంటే అదో శాపంగా కూడా మారుతుందని తెలుసు కోవాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ప్రయోజనం ఉండదు. మోసపోయిన తర్వాత దుఃఖించి ప్రయోజనం లేదని, ముందు జాగ్రత్తలు తీసుకుంటూ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వాడడం నేర్చుకొని భద్రంగా అంతర్జాల వలలో ఆనంద తాండవం ఆడుదాం, మోసాలు చేయజూస్తున్న ఆన్‌లైన్ మోసగాండ్లకు ముచ్చెమటలు పట్టిస్తూ వారి భరతం పడదాం.

# నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొంరయ్య

**భారీ ర్యాలీ తరలివచ్చిన ఉపాధ్యాయులు**

**ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతా**

**బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య**



**కరీంనగర్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానని,కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు.అనంతరం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ప్రభుత్వా లు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యా యులకు పెన్షన్, గ్రాట్యూటీ, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్య ల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు. అనంత రం మాజీ శాసనసభ్యులు , టీచర్స్ ఎమ్మెల్సీ కోఆర్డి నేటర్, ఎస్వీఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు జరగబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్యకు అవకా శం ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరావు, ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు పోలి సత్యనారాయణ నరేంద్రరావు కృష్ణవేణి,ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

# బిజెపి సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ లక్ష్యంతో పనిచేస్తుంది

**కాంగ్రెస్ బీసీ హిందూ, బీసీ ముస్లింల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుంది..**

**కాంగ్రెస్ మైనార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్..**



**కరీంనగర్ :** బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్కా విశ్వాస్ , సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ నినాదం, లక్ష్యంతో పనిచేస్తుందని, కాంగ్రెస్ మాత్రం బీసీ హిందు, బీసీ ముస్లిం ల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మండిపడ్డారు. సోమవారం కరీంనగర్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మొదటి నుండి మత రాజకీయాలపై ఆధారపడిందని, అందుకే మైనార్టీ లను ఓటు బ్యాంకుగా మలుచుకోవడానికి అనేక రాజకీయాలు చేసిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, నేడు కులగనన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హిందూ బీసీ, ముస్లిం బీసీ లు పనికిమాలిన రాజకీయ అడుగుల్లో భాగమేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనే కొత్త పదాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు తీసుకువచ్చి హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. బీసీల్లో ఎన్నో ఉపకులాలు ఉన్నాయని , ముస్లింలలో ఎన్నో ఉప కులాలు ఉన్నాయని, ఎవరి అర్హతలను బట్టి వారు బీసీ జాబితా లో ఉంటారన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఈ విషయం లో దురుద్దేశంఉందని ,అందుకేహిందూ బిసి, ముస్లిం బీసీ అని మతాల మధ్య చిచ్చు పెట్టే పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యల ను తప్పుపడుతూ కరీంనగర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులుచేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అంధకారం లో ఉన్నారని , మైనార్టీల కోసం కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని, కనీసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మైనార్టీ లకు ఏ లాంటి ప్రాధాన్యత లేదని కనీసం మైనార్టీ మంత్రి కూడా లేదని విమర్శించారు. మతాలను, కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేసే అలవా టు కాంగ్రెస్కే ఉందని , బిజెపి స్టేట్ ఫార్వర్డ్ గా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుం దన్నారు.బిజెపి ప్రభుత్వం హిందూ, ముస్లింలని వేర్వేరు రాజ కీయాలు ఏ క్కడ చేయలేదని, కనీసం పథకాలు కూడా పెట్టలే దని, అందర్నీ సమాన దృష్టితో చూస్తూ ప్రభుత్వ పథకాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, జిల్లా అధ్యక్షుడు సమీపరివేజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ సమ్యుల్లా అహ్మద్, సయ్యద్ షహీదాద్,మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షదాబ్ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆలయాలను దర్శించుకున్న మంత్రి

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**ఆందోల్ :** జోగిపేట పట్టణంలో నిర్మిత మైన శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారి దేవాల యం లో శ్రీ శ్రీ మదావనంద సరస్వతి స్వామి వార్ల కరకమ ములచే స్వామి వార్ల పునః విగ్రహా ప్రతిష్ఠాపన మహెూ త్సవ కార్యక్రమం నిర్వహిం చారు .ఈ సందర్భంగా భక్తులు అందరికీ ఆశీస్సులు అంద చేసారు అందరు ప్రేమ పూర్వకంగా ఉండాలని ప్రతి ఒక్కరూ సద్భావన కలిగి ఉండి దైవ చింతన కలిగి ఉండాలన్నారు .భగవంతుడు అందరి హృదయాల్లో ఉంటాడని అందరు ప్రేమ బాంధవ్యాలు కలిగి ఉండాలన్నారు ఒక్కరికి ఒక్కరు మాట పట్టింపులు లేకుండా అందరు తప్పకుండా మాట్లాడుకోవాలి అన్నారు .ప్రపంచం లో భారత సంస్కృతి సంప్రదాయాలు విశిష్టమైనవి అని వాటిని మనం తప్పకుండా అచరించాలి అని హితబోధ చేశారు. ఈ ధార్మిక కార్యక్రమములో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్న ప్రసాదం స్వీకరించి చిదిరె క్రిష్ణ మూర్తి పంతులు నేతృత్వలో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య మరియు కురుమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# కారు బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



**కొండపాక/కుకునూరుపల్లి మండల్ :** కారు బైకు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రం లోని బస్ స్టాప్ వద్ద రాజీవ్ రహదారి పైన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గురువన్న పేట గ్రామానికి చెందిన బచ్చలి సత్తయ్య 56 పని నియమితం కోసం కుకునూరు పల్లెకు వచ్చి తిరిగి వెళు తుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న కారు బైకు ను బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్ పై ఉన్న సత్తయ్య తలకు తీవ్ర గాయాలు కాగా కుడికాలు పూర్తిగా విరిగి పోవడం జరిగింది,సమాచారం అందుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ రమేష్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన సత్యను ప్రథమ చికిత్స నిర్వహించి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ద

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానం



**/శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు అందించి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆలయ ఈవో బాపి రెడ్డిముందుగా వేద పండితులు స్వామివారి శేష వస్త్రాన్ని ముఖ్యమంత్రి అందించి ఆశీర్వాదం చేసి శ్రీకాళహస్తీ శ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని దీవించారు.

ఈ సంవత్సరం జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవ వైభవంగా నిర్వహించాలని భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆలయ ఈవో సూచించిన ముఖ్యమంత్రివర్యులు.

# కరాటేలో మన్విత్ కు గోల్డ్ మెడల్

## అభినందించిన విశ్వశాంతి ఉపాధ్యాయులు



**సత్తుపల్లి ఫిబ్రవరి 10 :** ఈనెల 9వ తేదీన వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన "నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ " పోటీలలో స్థానిక విశ్వశాంతి విద్యాలయం కు చెందిన 6వ తరగతి విద్యార్థి బోర్రా మన్విత్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా విశ్వశాంతి ఉపాధ్యాయులు సోమవారం మన్విత్ ను అభినందించారు ఈ నెల 2వ తేదీన ఖమ్మంలో జరిగిన కరాటే పోటీలో మన్విత్ సిల్వర్ మెడల్ సాధించాడు.స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ నిర్వాహకులు వి. పిచ్చయ్య వద్ద మన్విత్ శిక్షణ పొందుతున్నాడు. కరాటే మాస్టర్ పిచ్చయ్యకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కరాటే లో అతి చిన్న వయసులోనే( 2 వ తరగతి) ఈ విద్యార్థి బ్లాక్ బెల్ట్ సాధించడం విశేషం. మన్విత్ కరాటే లో ఇప్పటి వరకు 25 వరకు గోల్డ్, సిల్వర్, మెడల్స్ సాధించటం విశేషం.

# బీసీలను అణిచివేసేందుకు

## కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

**కోడల మల్లేశం యాదవ్**



**కొండపాక మండల్ :** కులగణన పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ లోని యువత వెనుకబడిన జాతులను మోసం చేసే కుట్ర చేస్తుందని కులగనను ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ వెనుకబడిన తరగతుల సమా జం అంగీకరించదని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడెల మల్లేశం యాదవ్ ఒక ప్రకటన లో ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ కులగననను తిరిగి మళ్లీ నిర్వహించాలని లేదంటే రానున్న రోజుల్లో ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కులగనను బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించాలని అలాగే బీసీ తరగతుల ప్రజానీకానికి ప్రభుత్వం డిమాండ్ చేశారు, మైనార్టీ లను బీసీ తరగతులుగా ఎలా చూపిస్తారని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు, కామారెడ్డి బిసి డిక్లరేషనోలో సభలో ఏ విధంగానైతే బీసీ రిజర్వేష న్లను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారో ఆ విధంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జైన్ ఆలయ పునరుద్ధరణ కార్యక్రమానికి హాజరైన డాలర్స్ గ్రూప్ అధినేత

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**





**ఆందోల్ :** జోగిపేట పట్టణంలో నిర్మితమైన శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో శ్రీ శ్రీ మదావనంద సరస్వతి స్వామి వార్ల కరకమములచే స్వామి వార్ల పునః విగ్రహా ప్రతిష్ఠాపన మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తులు అందరికీ ఆశీస్సులు అందచేసారు అందరు ప్రేమ పూర్వకంగా ఉండాలని ప్రతి ఒక్కరూ సద్భావన కలిగి ఉండి దైవ చింతన కలిగి ఉండాలన్నారు .భగవంతుడు అందరి హృదయాల్లో ఉంటాడని అందరు ప్రేమ బాంధవ్యాలు కలిగి ఉండాలన్నారు ఒక్కరికి ఒక్కరు మాట పట్టింపులు లేకుండా అందరు తప్పకుండా మాట్లాడుకోవాలి అన్నారు. ప్రపంచం లో భారత సంస్కృతి సంప్రదాయాలు విశిష్టమైనవి అని వాటిని మనం తప్పకుండా అచరించాలి అని హితబోధ చేశారు. ఈ ధార్మిక కార్యక్రమములో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్న ప్రసాదం స్వీకరించి చిదిరె క్రిష్ణ మూర్తి పంతులు నేతృత్వలో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య మరియు కురుమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# నిరుపేదలకు ధైర్యం కల్పిస్తున్న ఆదరణ చారిటబుల్ ట్రస్ట్



**మేడ్చల్ :** ఇతర ప్రాంతాల నుండి పనుల కోసం వలస వచ్చి ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను గుర్తించి ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ మరియు జాయింట్ సెక్రటరీ కవిత గారు కలిసి నిత్యవసర సరుకులు అందించారు ఈ సందర్భంగా ఆదరణ ట్రస్ట్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ గారు మాట్లాడుతూ అవసరతలో ఉన్నవారి అవసరతను తీర్చడం తమకెంతో ఆనందాన్నిస్తుందని తెలియజేశారు జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో సంతృప్తినిస్తోందని తెలియజేశారు జాయింట్ సెక్రటరీ కవిత గారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం తమకెంతో తృప్తినిచ్చిందని తెలియ జేశారు నిత్యావసర సరుకులు తీసుకున్న ప్రజలు మాట్లాడు తూ పనుల కోసం వలస వచ్చి ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న మమ్ములను ఆదరణ ట్రస్ట్ వారు గుర్తించి సహాయం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలియజేశారు. ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ కు విరాళాలు అందించి తమలాంటి బాధితులు ఎందరికో సహాయం అందించుటకు సహకరించాలని ప్రజలను కోరారు.

# చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి

**ఖండించిన ఎన్. బి.ఎం. ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవిరాజ్ రాథోడ్**



**మేడ్చల్ :** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఎన్.బి.ఎం.ఐ జిల్లా అధ్యక్షులు రవిరాజ్ రాథోడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రంగరాజన్ పై ఒక మూక దాడి చేసిందనితెలిసితీవ్ర ఆవేదనకు గురయ్యానని వెల్లడించారు. రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇది ఒక వ్యక్తిపై కాదు.. ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలని స్పష్టం చేశారు.కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మపరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు... పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్ పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటనేది పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి.హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్లి రంగరాజన్ ను పరామర్శించి, అండగా ఉండాలని రవి రాజ్ రాథోడ్ వెల్లడించారు.

# నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**చేగుంట ఫిబ్రవరి 10 :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయి పేట్, వడియారం 2024 లో నిర్వహించిన టువంటి నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ ఫలితాల్లో మండలంలో ఉన్నటువంటి చందాయిపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మాలోత్ రాహుల్, వడియారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన వడ్ల సృజిత్ భార్గవ్, భవాని శ్రీజ, ఎంపికై నట్లు ఆయా పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు చందాయి పేట్,శ్రీ కిషన్, వడియారం,లీలావతి తెలియ జేశారు, విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికై నందుకు, వీరికి సహకరించిన ఉపా ధ్యాయులకు, ఉపాధ్యాయ బృందా నికి, ప్రధానోపాధ్యాయులు అభినం దించారు. 1, మాలోత్ రాహుల్,2, వడ్ల సృజిత్ భార్గవ్, 3 భవాని శ్రీజ





Vadla Srujith Bhargav
8 th E/M



Bhavani Srija
8 th E/M

# బండారి పద్మ గారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**మేడ్చల్ ఉప్పల్ :** అనారోగ్యంతో మరణించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి వదిన బండారి పద్మ గారి పార్థివ దేహాన్ని సైనిక్ పూరి లోని తన నివాసంలో సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ,మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలి

**ఐటీడీఏ పీవో బి. రాహుల్**



**పినపాక :**గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే బాల బాలి కలకు చదువుతోపాటు కంప్యూటర్ ద్వారా మేధా శక్తి వారిలో దాగివున్న ప్రతిభను పెంపొం దించుకోవడానికి ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు పీఎంఆర్సి భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడానికి కొనుగోలు చేసిన కంప్యూటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు కంప్యూటర్ ద్వారా వారి మేధాశక్తిని పెంపొందించుకోవడానికి ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా ప్రత్యేకంగా ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్ బేస్ లెవెల్, ఎక్సెల్ వర్డ్స్, మెయిల్స్, టైపింగ్, గేమ్స్, పజిల్స్, మైన్స్ పార్క్ ప్రోగ్రాం, పెయింటింగ్స్, కార్టూన్స్ మరియు ఇతర కంప్యూటర్ నాలెడ్జ్ కి సంబంధించిన అంశాలు కంప్యూటర్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 90 కంప్యూటర్లు కంప్యూటర్లు లేని పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని, ఏ పాఠశాలకు కంప్యూటర్లు అందిస్తున్నామో పాఠశాల పేరు, గ్యారెంటీ కార్డు అందించి ఆ పాఠశాల కంప్యూటర్లు నిర్వహించే ఉపాధ్యాయులచే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశిస్తూ విద్యార్థినీ విద్యార్థులు అందరికీ కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు రాజేష్, శేఖర్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అభిమాన సంఘం అడహక్ కమిటీ ఎన్నిక తొర్రూరులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి

**తొర్రూర్ :**విశ్వ విఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అడహక్ కమిటీని సోమవారం డివిజన్ కేంద్రంలోని కంటయపాలెం రోడ్డులో ఉన్న పాటిమీది గుడి ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అడహక్ కమిటీ కన్వీనర్ గా పేర్ల జంపన్న, కో-కన్వీనర్లుగా ధరావతు భీమానాయక్,సముద్రాల సోమన్న, ఎండీ మాలిక్,రామగిరి మురళీధర్, మంగళ పెల్లి ఆశయ్య, వీ.రమేష్,పల్లె ఏకాంతం,కొయ్యడ సాంబశివ గౌడ్, గౌరవ సలహాదారులుగా దొనికెన కుమారస్వామి,పోతురాజు యాకేందర్,తుర్పాటి చిన్న అంజయ్య, ఎన్నమనేని శ్రీనివాస్ రావు,అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,పేర్ల ఉప్పలయ్య,భాస్కర్,కమిటీ సభ్యులుగా మోటం శీను, నర్కుటి పుల్లయ్య,పస్తం ఉప్పలయ్య,పేర్ల సమ్మయ్య,గాదేగాని వెంకన్న, మానగాని అరుణ్ కుమార్, పత్తి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతన కన్వీనర్ పేర్ల జంపన్న మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు చేసిన మహోన్నత,పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి తెలుగు జాతిని గర్వించే విధంగా కృషిచేసిన మహనీయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం కోసం అడహక్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రాజకీయ పార్టీలు,కులాల, మతాలకు అతీతంగా పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# తాపీ మేస్త్రి సంఘం డివిజన్ అధ్యక్షునిగా హరిప్రసాద్



**తొర్రూరు :**సగర తాపీ మేస్త్రి కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షునిగా సోమ హరిప్రసాద్ ఎన్నికయ్యారు. డివిజన్ కేంద్రంలోని 14 వ వార్డులో ఉన్న సంఘ కార్యాలయంలో సోమవారం సగర తాపీ మేస్త్రి సంఘం డివిజన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ అధ్యక్ష పదవికి మార్క సాంబయ్య, సోమ హరిప్రసాద్ లు పోటీ చేయగా సాంబయ్య పై హరిప్రసాద్ గెలుపొందారు.ఈ సందర్భంగా తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నూతన అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాటా డుతూ తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షు నిగా ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అనంతరం నూత నంగా ఎన్నికైన అధ్యక్షుడు హరిప్రసాద్ ను కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం, సోమ సాంబయ్య, వేముల వెంకన్న,దుంపల సమ్మయ్య,గుంజి నరసింహులు, మేస్త్రి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో రామకృష్ణను ఘనంగా సన్మానించిన పినపాక అధికారులు



**పినపాక :**పినపాక ఎంపీడీవో గా విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మం వెళ్లిన రామకృష్ణను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు , ఏపీఓ వీరభద్రస్వామి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన మండలంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు. అధికారుల ందరూ ఆయన తో గల అనుబంధాన్ని, అతను అందించిన సేవల గురించి కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మండల ప్రజల సహకారం మరువలేదని అన్నారు. అధికారులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

# నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సర్వే శాంతి భద్రతల మధ్య పూర్తి చేయాలి మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా :**నారా యణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకా నికి సంబంధించిన మొదటి దశ భూ సర్వే ని పూర్తిచేయాలని మల్టీజోన్-2 ఐజిపి సత్య నారాయణ ఐపీఎస్ జిల్లా అధికారులకు సూచిం చారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి వచ్చిన మల్టీజోన్ -2 ఐజీపీ సత్యనారాయణకు, జోగులాంబ జూన్ 7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్, నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ లు స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద పూల బొక్కె ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసర్వే గురించి చర్చించారు.ఈ సందర్భంగా మల్టీ జోన్ -2 ఐజీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం %హాూ== ూవ్%.2013 ప్రకారం భూ సర్వేను చట్ట ప్రకారం చేయడం జరుగుతుంది. అలాగే ల్యాండ్ సర్వే చేసే సమయంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రేరేపించినట్లు రుజువైతే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారికి సూచించారు. అయితే సర్వే చేసే సమయంలో అసలు భూమి లేని వాళ్ళే ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. సర్వేమొదటి దశ భూ సర్వే జరిగే సమయంలో ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉంటే నోటిఫికేషన్ 60 రోజుల లోపు నారాయణ పేట ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కు తమ తమ అభ్యంతరాలు తెలపాలని ఆయన కోరారు. కానీ నియమ, నిబంధనల ప్రకారం జిల్లాలో కొనసాగుతున్న భూ సర్వే ను ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఐజి సత్యనారాయణ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు.

# 2025- 28 భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గము



**భద్రాచలం :**సోమవారం జరిగిన ఆలయ కమిటీ ఎన్నికలలో ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా ఇద్దరు సభ్యులు అబ్బినేని శ్రీనివా సరావు, కుంచాల రమేష్ పోటీ పడగా ఆలయ కమిటీ లో ఉన్న 13 మంది సభ్యులలో 9 మంది హాజరయ్యారు. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా పోటీపడిన కుంచాల రమేష్ హాజరు కాలేదు వచ్చిన తొమ్మిది మంది సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావుకు ఓటు వేసి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ గా1. అధ్యక్షులు- కొమ్మనాపల్లి ఆదినారాయణ 2. గౌరవ అధ్యక్షులు మరియు ముఖ్య సలహాదారు - కురిచేటి శ్రీనివాసరావు 3. గౌరవ అధ్యక్షులు- తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి 4. ఉపాధ్యక్షులు 1 5. మాగంటి శ్రీనివాస వరప్రసాద్ 5. ఉపాధ్యక్షులు 2 6. కొమ్మనాపల్లి వెంకటరమణ 6. ప్రధాన కార్యదర్శి - 7.అబ్బినేని శ్రీనివాసరావు 7.సహాయ కార్యదర్శి -8.మందరపు లక్ష్మీ నాగరాజు 8. కోశా ధికారి- గొర్ల వెంకటేశ్వరరావు వీరితోపాటు ఈ సమావేశంలో సభ్యులు గంజి రామ్మో హ( నావు(చిట్టిబాబు) పాల్గొన్నారని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. త్వరలో ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలిపారు.

# మెప్మా ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**నేటి నుంచి జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు ఈనెల 15వ తేదీ వరకు అధికారులు నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా**





**తేదీ, ఫిబ్రవరి 10, 2025 నిర్మల్** పట్టణంలోని 3 వ వార్డు రామ్ రావ్ బాగ్, 33 వ వార్డు భాగ్యనగర్ కాలనీలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా సంఘాల మహిళలు రోడ్లపై చెత్తను తొలగిం చారు. పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువల్లోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు. మురికి కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ ని చల్లారు. ఆయా వార్డుల్లో పరిశుద్ధం పై ప్రజలకు అవగాహన కలిగే ర్యాలీలను నిర్వహించారు. వార్డు ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఇండ్లలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, మెప్మా పీడీ సుభాష్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవదాసు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో పన్ను వసూలును త్వరిత గతిన పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు




**తేదీ, ఫిబ్రవరి 10, 2025 నిర్మల్:** జిల్లా కేంద్రంలోని సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో ఆస్తి, వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నుల వసూలును వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకు పూర్తి చేసిన వసూలు వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. అధిక మొత్తంలో పన్ను చెల్లించని వారి జాబితాను సిద్ధం చేసి, నోటీసులను జారీ చేయాలన్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో పెంచుతున్న నర్సరీలకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణాల్లో అనుమతి లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే జరిమానాలు విధించాలని, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలనుకున్న వారు ముందస్తుగా మున్సిపల్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలాన్నారు. ఈ సమావేశంలో నిర్మల్, ఖానాపూర్, బైంసా ల మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, డిఈ లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సౌకర్యం కల్పించండి

**ప్రజావాణిలో ప్రజల విజ్ఞప్తి**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** లక్ష్మీదేవిపల్లి మండలంలో నివాసం ఉంటున్న తమకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రజలు సోమవారం
కలెక్టరేట్ల జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టు మల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీ కొయ్య కమ్యూనిటీకి చెందిన ప్రజలు గత 15 సంవత్సరాల నుండి గంగమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. గట్టుమల్ల గ్రామానికి తమ గ్రామానికి మధ్య 3 విద్యత్ స్తంభాలు అవసరమని తెలిపారు. పిల్లలకు ఆధార్ కార్డు కోసం ఆధార్ కేంద్రాలకు వెళితే జనన ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జనన ధ్రువీకరణ పత్రం తీసుకోలేదని విద్యుత్ సరఫరాతో పాటు పిల్లలకు ఆధార్ కార్డులు ఏర్పాటు చేసే విధంగా అవకాశం కల్పించాలని ప్రజలు కోరారు. స్పందించిన అధికారులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాము పవన్ కళ్యాణ్ స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొర్రూరు :**స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలిచి సత్తా చూపాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్విని రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని వెంక టాపురం గ్రామంలో ముఖ్య కార్యక ర్తలతో నిర్వహించిన ముఖాముఖి నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాటిని గ్రామస్తులు నమ్మవద్దన్నారు. భూమిలేని పేదలను గుర్తించి రైతు భరోసా అందిస్తుందన్నారు.కొత్త,పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. పార్టీలో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని,వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.పాలకుర్తి ప్రజలకు అండగా ఉంటామన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి గట్టిగా దెబ్బతీయలని అన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి,టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్,రాపాక సత్యనారాయణ,తొర్రూర్ మండల్ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ నుంచి లేట్‌గా వచ్చాడని కుమారుడుపై తండ్రి దాడి..



**యాదాద్రి భువనగిరి జిల్లా :**క్షణికావేశంలో జరుగుతున్న కొన్ని ఘటనలు చూస్తుంటే మనుషులు మృగాళ్ల లాగా మారిపో తున్నారని అనిపిస్తుంటుంది. ఆవేశంలో జరిగే ఘటనలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నాయి. మద్యం మత్తులో ఓ తండ్రి క్షణికావేశంలో చేసిన దారుణానికి ఇప్పుడు ఆ కుటుంబం బోరున విలపిస్తుంది. పాఠశాల నుంచి ఇంటికి ఆలస్యంగా వచ్చాడని ఓ తండ్రి మద్యం మత్తులో విచక్షణరహితంగా తీవ్రంగా కొట్టడంతో... ఆ బాలుడు మృతి చెందాడు. ఈ దారుణ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో చోటు చేసుకుంది.ఆరేగూడేనికి చెందిన కట్ట సైదులు, నాగమణి.. ప్రస్తుతం చౌటుప్పల్‌లో నికవశం ఉంటున్నారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు. మూడో కుమారుడు భానుప్రసాద్ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. భానుప్రసాద్ చదివే పాఠశాలలో ఫేర్ వెల్ ఫంక్షన్ నిర్వహించారు. దీంతో అతను రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఇంటికి తిరిగివచ్చాడు. లారీ డ్రైవర్ గా పని చేస్తున్న సైదులు
అప్పటికే మద్యం తాగి ఇంటికి వచ్చాడు.అయితే అసలు విషయం తెలుసుకోకుండానే బాలుడిని విచక్షణారహితంగా కొ ట్టాడు. ఛాతీ, ఇతర భాగాలపై పిడిగుద్దులు గుద్దడం, కాలితో తన్నడంతో భానుప్రసాద్ అప స్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే బా లుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం వద్దని వైద్యులకు చెప్పి మృ తదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. రాత్రికి రాత్రే బాలుడి మృతదేహాన్ని ఆరెగూడెంకు తరలించారు.

# తిరుమల కల్తీ నెయ్యి కేసు రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే నిజాలు..



**తిరుమల :**తిరుమల కల్తీ నెయ్యి కేసులో విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. ఇప్పటికే ఈ కేసు విచారణలో సిట్ వేగం పెంచింది. అరెస్టు చేసిన నలుగురు నిందితులను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ కోరింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయ కాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీ రాజు రాజశేఖరన్‌లను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలను వెల్లడించింది.అలానే కల్తీ నెయ్యి కేసులో అరెస్టు చేసిన నలుగురిని ఏ-2 నుంచి ఏ-5గా చేర్చింది. అలాగే ఏ-8గా వైష్ణవి డెయిరీ సీఈవో సబల్ షమీముల్లా ఖాన్‌ను పేర్కొంది. అయితే నిందితులు అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు మొబైళ్లను ఆఫ్ చేసి, కొత్త ఫోన్లు కొనుగోలు చేసి, డిజిటల్ ఆధారాలు నాశనం చేయాలని ప్రయత్నించారని అధికారులు చెబుతున్నారు. పైగా, ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిపోర్టులో తెలిపింది. 2019లోనే టీటీడీకి భోలేబాబా డెయిరీ నెయ్యి గుర్తించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దహెగాం మార్కెట్లో నాణ్యమైన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 10,**
దహెగాం మండల కేంద్రానికి చెందిన యువత కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.యువత కోరిక మేరకు దహెగాం మండల కేంద్రంలోని మార్కెట్లో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొన్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది.18 ఫీట్ల వెడల్పుతో నిర్మించిన ఈ సిమెంట్ రోడ్డు వలన మార్కెట్ కు వచ్చే వారికి ఎంతో సౌలభ్యంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు.దహెగాం మండలానికి చెందిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమంలో దహెగాం మండల కేంద్రానికి చెందిన యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తులసినాద్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి



**కుప్పం ఫిబ్రవరి,10** :బిజెపి సీనియర్ నాయకుడు తులసి నాద్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన అభిమానులు కోరుతున్నారు.తులసినాద్ గత రెండు దశాబ్దాల నుండి బిజెపి సీనియర్ నాయకుడు గా కుప్పంలో కొనసాగుతున్నారు. పార్టీ రాష్ట్ర, కేంద్ర నాయకత్వాల ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో తొలినుంచి బిజెపిలో కీలక పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి కొనసాగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన ల కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమి లోని పార్టీలకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో బిజెపిలో అత్యంత సీనియర్గా ఉన్న తులసి నాద్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగిస్తే సమర్ధవంతంగా విధులు నిర్వహించి రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవుల ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో తులసి నాథ్ కు మార్కెట్ కమిటీ ఇవ్వాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తుంది అని కుప్పంలో చర్చ జరుగుతోంది.

# ఘనంగా ఎంపీ గడ్డం వంశీ జన్మదిన వేడుకలు



**ఓదెల : ఫిబ్రవరి 10** :పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు సీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశీ ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖస ంతో షాలతో జీవించాలని,మంత్రి శ్రీధర్ బాబు,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజ య రమ ణరావు , ఎంపీ వంశీ కృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాని అభివృద్ధి పథంలో మల్ల న్న దీవెన లతో ముందు ఉంచాలని కోరుకున్నారు.యువ నాయకుడుగా పెద్దపల్లి పార్లమెంట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి వారి జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాంసానిపల్లి మాజీ ఎంపీటీసీ వీర శంకరయ్య , కందుల సదాశివ్ ,మామిడి శెట్టిశంకరయ్య , కందుల అశోక్ ,సామ రాజే ందర్ , పలకల సాగర్ ,ఆసరి ఎర్రయ్య , వేల్పుల సదాశివ్ , మద్దూరి మొండయ్య ,మొగిలి కొమురయ్య ,మద్దూర్ దివాకర్ , రమేష్ , మద్దూరి కొమురయ్య , గట్టు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి రాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెంకట్ గౌడ్



**ఎల్బీనగర్: ఫిబ్రవరి 10** :తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అడ్వకేట్ సిల్వేరు వెంకట్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి యాదవ్, హరి, పురుషోత్తం, శివ పటేల్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ధంసాలపూరం బ్రిడ్జి వద్ద జరుగుతున్న ప్రమాదాలు నియంత్రణకు ఖానాపురం హవేలీ, ట్రాఫిక్ పోలీసులు, ఆర్ అండ్ బి చర్యలు



**ఖమ్మం : ఫిబ్రవరి 10,** :ఇటీవల ఖమ్మం నగర శివారులోని ధంసాలపూరం బ్రిడ్జి వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఆర్ అండ్ బి అధికారులతో కలసి ఖానాపురం హవేలి ట్రాఫిక్ పోలీసులు సోమవారం సందర్శి ంచారు. వంతెనపై రోడ్డు ప్రమాదాల గల కారణాలు విశ్లేషించారు. వంతెన ఇరువైపులా ప్రమాద సూచిక బోర్డులతో పాటు వంతెన పై రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్స్ బోర్డులు, డీప్ కర్వ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వార వేగాన్ని నియంత్రిస్తూ ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ, నగరంలో పలు ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ర్యాష్ డ్రైవింగ్ తో వేగ నియంత్రణ కోల్పోవడంతో పాటు, వంతెన కర్వ ఉన్న చోట సరియైన అంచనా వేయకపోవడం,మద్యం మత్తులో వాహనాలను నడపడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని అన్నారు. వాహనదారులు ఖచ్చితంగా డ్రైవింగ్ సమయంలో అవగాహన అప్రమ త్తంగా వుంటే, సురక్షితమైన ప్రయాణానికి దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ జి.చంద్రశేఖర్, ఏఈ ప్రవీణ్, ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్, ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు పాల్గొన్నారు.

# కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా:**
**ఫిబ్రవరి 10, :**
కాగజ్ నగర్ లోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కొత్తపల్లి వెంకటలక్ష్మి–చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వారి ఆధర్వంలో ప్రతి మంగళ వారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షలో ఎంపికైన క్యటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణా మరియు భోజనం సదు పాయం కల్పించి సోమవారం రోజున 13 మందికి ఆపరేషన్ కోసం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించిన డా.కొత్తపల్లి శ్రీనివాస్, డా.కొత్తపల్లి అనిత.
అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీని వాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవ కాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించికొని లబ్ది పొందిన వారు మరి కొంతమందినీ ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## కరాటే పోటీల్లో వెండి, కాంస్య పతకాలు




**ఎల్బీనగర్: ఫిబ్రవరి 10,**
న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఛాంపియన్ షిప్– 2025 సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ ఇంటర్నేషనల్ పోటీల్లో శ్లోక ది గ్లోబల్ స్కూల్ అల్మాస్ గూడ శాఖ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో శ్లోక ది గ్లోబల్ స్కూల్ అల్మాస్ గూడ శాఖ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో ఒక విద్యార్థి వెండి పతకం, ఒక విద్యార్థి కాంస్య పతకాన్ని సాధించినట్లు పాఠశాల చైర్మన్ జైపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అంజన్నశ్రీ తెలిపారు. ఈ పోటీల్లో లక్ష్మీప్రసన్న కాంస్య పతకం, సంస్కృతి వెండి పతకాన్ని సాధించారు. ఈ పథకాలు సాధించడానికి కృషిచేసిన కరాటే మాస్టర్ పి.సతీష్ ను పాఠశాల యాజమాన్యం సన్మానించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అన్ని పూర్తిస్థాయిలో నెరవేర్చాలి

**–చెన్నారావుపేట మండలంలోని గ్రామాలలో నిరసనలు తెలియజేసిన కర్షకులు**



**చెన్నారావుపేట: 10 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో ఒకే రోజు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కర్షకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లి, అక్కల్ చెడ, అమీనాబాద్, పలు గ్రామాలలో, పలు తండాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచిన ఇంకా రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని, ఎలక్షన్ సమయంలో రైతు భరోసా 15000 చొప్పున ఇస్తానని చెప్పి ఇప్పుడు కనీసం 12000 కూడా పూర్తిస్థాయిలో ఒక ఎకరంలోపు ఉన్న రైతులకు కూడా అందించలేదని, రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని, సన్నవడ్లకు ఇస్తానన్న 500 బోనస్ రైతులందరికీ అందలేదని, రైతు ఆత్మీయ భరోసా పేరుతో ఇచ్చిన హామీ ఏమైందని, వ్యవసాయ భూములకు 24 గంటల కరెంట్ అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమీనాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్య వెంకన్న. కోనాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ వెల్దే సుజాత–సారంగం, మాజీ ఎంపిటిసి గుండాల మహేందర్, రైతు కన్వీనర్ బాణాపురం రాజేందర్, రాజీరు, నర్సయ్య, నర్సిరెడ్డి, జనార్ధన్, రంజిత్. బోడ తండ లో బీఆర్ఎస్ పార్టీ మండల్ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ బోడ మురళి నాయక్, ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షులు అందే వెంకట్ రాములు, మాజీ ఎంపిటిసి విజేందర్, అన్వేష్, అశోక్, ప్రవీణ్. చెన్నారావుపేట గ్రామంలో మహిళా కూలీలు, స్థానిక రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఆరోగ్య సిబ్బంది



**విజయనగరం జిల్లా మెంటాడ :ఫిబ్రవరి 10,**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య శాఖ ఆదేశాల మేరకు మండలంలో గల పాఠశాల లోనూ అంగన్వాడి స్కూల్ లోనూ ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 1–19 సంవత్సరాల విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెదమేడపల్లి ఎంపీపీ మోడల్ స్కూల్ లో ఏఎన్ఎం పి రామయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. పోషక ఆహారం లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారని అందు నిమిత్తం ఈ మాత్రలు తీసుకోవడం ద్వారా వాటిని అధిగమించవచ్చని తెలిపారు. విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. ఒకవేళ ఈరోజు ఎవరైనా మాత్రలు తీసుకోకపోతే మరల ఫిబ్రవరి 17న మాత్రలు పంపిణీ కార్యక్రమం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి ప్రకాశమ్మ, ఏఎన్ఎం ఎస్ ఝాన్సీ, ఎంఎల్ హెచ్ పి డి విజయ, ప్రధానోపాధ్యాయులు బి పైడ్రాజు ,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి

**–టిడిపి మండల అధ్యక్షులు చలుమురి వెంకట్రావు**



**విజయనగరం జిల్లా మెంటాడ: ఫిబ్రవరి 10,** గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి అభివృద్ధిని ఆమడ దూరంలోనే సమాధి చేసి ఆర్థికంగా నిస్సహాయ స్థితిని ఎదుర్కొనే సమయంలో కూటమి ప్రభుత్వం ద్వారా చంద్రబాబు విజన్ మరల రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని అభివృద్ధి అంటే ఏమిటో పల్లె గ్రామాలకు సహితం అర్థమయ్యేలా పాలిస్తున్నారని ఈయన పాలనపై ఎవరైనా ప్రశ్నిస్తే ముందుగా వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన పైన విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులను కూటమి ప్రభుత్వం వచ్చి తీరుస్తుందని డబ్బులు పంచడం తప్ప ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని నేడు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా పల్లె గ్రామాలలో సహితం సుపరిపాలన అందిస్తుందని గర్వంగా చెబుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన పీడిక రాజన్న దొర మెంటాడ మండలంనకు ఏం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో మెంటాడ మండలానికి సుమారు 6 కోట్ల పైనే అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కేవలం ఆరు నెలల్లోనే ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలలో సంతోషాన్ని ఆనందాన్ని చూస్తుందని అన్నారు. వైసిపి పెద్దలు కేవలం తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ఇతర నేతలపై ఆబండాలు వేస్తూ తాపత్రేయపడుతున్నారని ఆయన ఎద్దేవ్ చేశారు. స్త్రీ శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదివారం వైసిపి చేసిన అభివృద్ధి ఏంటని వ్యాఖ్యానించారు తప్ప జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించలేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ అభివృద్ధి చేసుంటే ప్రజలు ఎందుకు సాగనంపుతారని మంత్రి సంధ్యారాణి వాస్తవాలు మాట్లాడితే మాజీ మంత్రి రాజన్న దొర తత్తర పాటు ఎందుకని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ఎనిమిది నెలల్లో టిడిపి ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడ చేయాలో ఎలా చేయాలో నేర్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు, పెదమేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు, ఎస్ కృష్ణమూర్తి, భాయి భాస్కరరావు, పల్లి సింహాద్రి,టిడిపి శ్రేణులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.జి.ఎఫ్.ఐ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రిషి ఎంపిక



**చెన్నారావుపేట: 10 ఫిబ్రవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి బండారి రిషి ఎస్.జి.ఎఫ్.ఐ జాతీయ స్థాయి అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ ఎం తేజావత్ జయ తెలిపారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యుత్త ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినం దనీయ మన్నారు.ఈ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 12 నుండి 16 తేదీలలో మహారాష్ట్రలో జరుగుతాయని ఉప్పరపల్లి పాఠశాల వ్యా యామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమంగా రాణించిన విద్యార్థి రిషి, మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలను హెచ్ఎం జయ, ఉపా ధ్యా యులు ఎస్.సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు,ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్. మొగిలి, జి. సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమా దేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# ప్రతిభ గల విద్యార్థులు...ప్రోత్సహించే ఉపాధ్యాయులు

**–ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించే ఫలితాలకు అధికారుల అభినందనలు**



**చెన్నారావుపేట: 10 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల ం,ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి వివిధ రంగాల్లో అత్యుత్తమైన ప్రతిభ చాటి వివిధ స్థానాలను విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారు.పాఠశాల విద్యార్థులు సాధించే ఫలితాలకు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను సైతం అధికారులు అభినందిస్తున్నారు.ఈ మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ టాలెంట్ టెస్టులో సైతం మూడు మొదటి స్థానాలు ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థుకు పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా హాజరైన వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆకాష్, అవని, శ్రీజ, మరియు గైడ్ టీచర్ పిన్నిటి బాలాజీ రావులను అభినందించారు.అనంతరం వారికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ కృష్ణమూర్తి, ఫిజికల్ సైన్స్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు వెనిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనంతగిరి, ఫోరం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్కడికే ఆ రూల్ ఎందుకు.. కేఎల్ రాహుల్‌పై పగబట్టారా..



టీమిండియా ఇప్పుడు భీకర ఫామ్‌లో ఉంది. ఇటీవల కాలంలో టెస్టుల్లో తడబడుతూ వచ్చిన భారత్.. తనకు అచ్చొచ్చిన వన్డేలు, టీ20ల్లో మాత్రం అదరగొడుతోంది. రీసెంట్‌గా ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకున్న మెన్ ఇన్ బ్లూ.. ఇప్పుడు జరుగుతున్న వన్డే సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో ఉంది. మరో వన్డే ఉండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంది. సారథి రోహిత్ శర్మ (90 బంతుల్లో 119) సెంచరీతో చెలరేగడం, మిగతా బ్యాటర్లు ఫామ్ అందుకోవడం, బౌలర్లు అదరగొడుతుండటం భారత్‌కు బిగ్ ప్లస్‌గా మారాయి. కానీ ఒక్కడికి మాత్రం తీవ్ర అన్యాయం జరుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అతడే స్టైలిష్ బ్యాటర్, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్.కాన్ఫిడెన్స్ మీదే కొడుతున్నారు!కేఎల్ రాహుల్ వన్డే స్పెషలిస్ట్‌గా ముద్రపడిన ప్లేయర్. వికెట్ల వెనుక చురుగ్గా క్యాచులు అందుకోవడం, రనౌట్లు, స్టంపింగ్స్ చేయడంతో పాటు ఇన్నింగ్స్‌ను నిలబెట్టే స్ట్రాంగ్ బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. గత రెండేళ్లుగా నంబర్ 5 పొజిషన్‌లో ఆడుతూ దుమ్మురేపాడు. గత 30 ఇన్నింగ్స్‌ల్లో 57 యావరేజ్‌తో 1,259 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫిఫ్త్ డౌన్‌లో ఇంత తోపు రికార్డు ఉన్న రాహుల్‌తో భారత టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారింది. ఇంగ్లండ్‌తో గత రెండు వన్డేల్లో రాహుల్‌ను లోయరార్డర్‌లో ఆడిస్తున్నారు. 6 లేదా 7 డౌన్‌లో దింపుతుండటంతో అతడి కాన్ఫిడెన్స్ దెబ్బతింటోంది. ఇది రాహుల్ బాడీ లాంగ్వేజ్‌లో కనిపిస్తోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ఎందుకు మారుస్తున్నారు?గత రెండు వన్డేల్లో రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ సహా బ్యాటర్లంతా తమ పొజిషన్లలో ఆడారు. కానీ ఒక్క రాహుల్‌ను మాత్రం కింద ఆడిస్తున్నారు. లెఫ్ట్-రైట్ కాంబినేషన్ ఉండాలనే ఆలోచనతో కేఎల్ స్థానంలో అక్షర్ పటేల్‌ను దింపుతున్నారు. అయితే తొలి మ్యాచ్‌లో అక్షర్ రాణించాడు. అయినా రెండో మ్యాచ్‌లోనూ అతడ్ని మళ్లీ ఫిఫ్త్ డౌన్‌లోనే ఆడించారు. మరో 9 రోజుల్లో చాంపియన్స్ ట్రోఫీ లాంటి బిగ్ టోర్నమెంట్ జరగనుంది. ఆ టోర్నీకి ముందు జరిగే ఏకైక సిరీస్ ఇదే. ఈ నేపథ్యంలో ప్రతి ఆటగాడికి తగినంత ప్రాక్టీస్ దొరికేలా ప్లాన్ చేయాలి. కానీ రాహుల్ విషయంలో అలా చేయడం లేదు.ఎందుకా రూల్?రెగ్యులర్ ప్లేస్ అయిన 5వ డౌన్‌లో కాకుండా రాహుల్‌ను దిగువన ఆడిస్తున్నారు. ఆఖర్లో ఆడే అవకాశం వస్తున్నా అతడు విఫలమవుతున్నాడు. దీంతో అతడిపై పగబట్టారా? అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రోహిత్, కోహ్లీ, గిల్, హార్దిక్, అయ్యర్.. ఇలా మిగతా బ్యాటర్లకు లెఫ్ట్-రైట్ కాంబినేషన్ చూడకపోవడం, రాహుల్ ఒక్కడి విషయంలో ఆ రూల్‌ను పాటించడంతో లేనిపోని అనుమానాలు తలెత్తుతున్నాయి. ఒకవేళ రాహుల్‌ను ఫిఫ్త్ డౌన్‌లో ఆడించకూడదు, అతడు ఆ ప్లేస్‌కు పనికిరాడని భావిస్తే రిషబ్ పంత్‌ను టీమ్‌లోకి తీసుకోవాలి గానీ ఇలా అవమానించడం ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ సిరీస్‌లో గనుక అతడు పరుగులు చేసి రిథమ్‌లోకి రాకపోతే చాంపియన్స్ ట్రోఫీలో కీలక సమయంలో పరుగులు చేయాలంటే కష్టమని.. అతడి విషయంలో లెఫ్ట్-రైట్ కాంబో ఉండాలనే ఆలోచనను గంభీర్-రోహిత్ మానుకోవాలని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఒక్క సెంచరీతో 5 క్రేజీ రికార్డులు.. ఇది హిట్‌మ్యాన్ తాండవం

ఆకలి గొన్న పులి వేటాడితే ఎట్లా ఉంటుందో భారత సారథి రోహిత్ శర్మ చూపించాడు. చాన్నాళ్లుగా పరుగుల దాహంతో ఉన్న హిట్‌మ్యాన్.. ఇంగ్లండ్ మీద ఉరుములా పడ్డాడు. మార్క్ వుడ్, ఆదిల్ రషీద్, గస్ అట్కిన్సన్ లాంటి వరల్డ్ క్లాస్ బౌలింగ్ లైనప్ ఉన్న టీమ్‌ను అతడు ఊచకోత కోశాడు. బౌండరీలు, సిక్సులతో హోరెత్తించాడు. బట్లర్ సేనతో జరిగిన రెండో వన్డేలో 76 బంతుల్లోనే 100 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు రోహిత్. మొత్తంగా 90 బంతుల్లో 119 పరుగులతో వార్ వన్ సైడ్ చేసేశాడు. ఫోర్లు, సిక్సుల ద్వారానే అతడు 90 పరుగులు చేశాడంటేనే ఏ రేంజ్‌లో చెలరేగి ఆడి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. నిన్నటి మ్యాచ్‌తో 5 క్రేజీ రికార్డుల్ని బ్రేక్ చేశాడతను. అవేంటో ఇప్పుడు చూద్దాం..అత్యధిక శతకాలు30 ఏళ్లు దాటిన తర్వాత ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక శతకాలు బాదిన భారత ఆటగాడిగా రోహిత్ (36 సెంచరీలు) నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఇప్పటివరకు టాప్‌లో ఉన్న మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ (35 శతకాలు)ను హిట్‌మ్యాన్ అధిగమించాడు.



అంతర్జాతీయంగా చూసుకుంటే రికీ పాంటింగ్ (36 సెంచరీలు)తో కలసి మూడో స్థానంలో నిలిచాడు.అత్యధిక అర్ధశతకాలుసచిన్ పేరు మీద ఉన్న మరో రికార్డును రోహిత్ బద్దలుకొట్టాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మోస్ట్ ఫిఫ్టీ ప్లస్ స్కోర్స్ బాదిన టీమిండియా బ్యాటర్‌గా సచిన్ (120 ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు)ను దాటేశాడు హిట్‌మ్యాన్ (121).అత్యధిక పరుగులుభారత జట్టు తరఫున ఓపెనర్‌గా దిగి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ రెండో స్థానంలో నిలిచాడు. సచిన్ టెండూల్కర్ (15,335 పరుగులు)ను దాటేసి సెకండ్ పొజిషన్‌కు చేరుకున్నాడు. ఈ లిస్ట్‌లో టాప్‌లో ఉన్న వీరేంద్ర సెహ్వాగ్ (15,758)ని అధిగమించాలని చూస్తున్నాడు.అత్యధిక సిక్సులువన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సులు బాదిన రెండో బ్యాటర్‌గా రోహిత్ (259 ఇన్నింగ్స్‌ల్లో 332 సిక్సులు) నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఇప్పటిదాకా రెండో స్థానంలో ఉన్న యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (331 సిక్సులు)ను అతడు దాటేశాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ లెజెండ్ షాహిద్ అఫ్రిదీ (351 సిక్సులు) అగ్రస్థానంలో ఉన్నాడు.

# చరిత్ర సృష్టించిన రోహిత్.. ఏకైక క్రికెటర్‌గా రికార్డు




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి అభిమానులు ఏం కోరుకుంటున్నారో అది దొరికేసింది. బరిలోకి దిగి ప్రత్యర్థులను అతడు ఊచకోత కోస్తుంటే చూసి ఆనందించాలని ఫ్యాన్స్‌తో పాటు క్రికెట్ లవర్స్ కోరుకున్నారు. కానీ చాన్నాళ్లుగా అది అందని ద్రాక్షగా మారింది. బ్యాటింగ్ వైఫల్యంతో బాధపడుతున్న హిట్‌మ్యాన్.. దాని వల్ల కెప్టెన్సీలోనూ తన హండ్రెడ్ పర్సెంట్ ఇవ్వలేక ఇబ్బందులు పడ్డాడు. అయితే మొత్తానికి దాన్ని దాటేశాడు. రియల్ హిట్‌మ్యాన్ ఎలా ఉంటాడో మరోమారు పరిచయం చేశాడు. ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో 90 బంతుల్లో 12 బౌండరీలు, 7 భారీ సిక్సులతో 119 పరుగుల విధ్వంసక ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. ఈ క్రమంలో అతడు చరిత్ర సృష్టించాడు.ఇక వేటే!రోహిత్ బ్యాట్ సరైన సమయంలో గర్జించింది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు అతడు ఫామ్‌లోకి రావాలని అభిమానులు కోరుకుంటున్న వేళ ఇంగ్లండ్‌పై సంచలన సెంచరీతో చెలరేగిపోయాడు. 76 బంతుల్లోనే సెంచరీ మార్క్‌ను అందుకొని పలు రికార్డులకు పాతర వేశాడు హిట్‌మ్యాన్. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 30 ఏళ్ల వయసు దాటాక అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్‌గా అతడు సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత క్రికెట్‌లో ఒకే ఒక్కడిగా నిలిచాడు భారత సారథి.టాప్‌లో హిట్‌మ్యాన్!30 ఏళ్లు దాటాక ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ (36 సెంచరీలు) టాప్ ప్లేస్ దక్కించుకున్నాడు. 2017లో 30వ పడిలోకి అడుగుపెట్టిన ఈ విధ్వంసక బ్యాటర్.. అప్పటి నుంచి ఇప్పటివరకు ఏకంగా 36 సెంచరీలు బాదేశాడు. ఇందులో వన్డేల్లో 22 సెంచరీలు ఉన్నాయి. టీ20ల్లో 5 సెంచరీలు ఉన్నాయి. మిగతావి లాంగ్ ఫార్మాట్‌లో కొట్టాడు. 30 ఏళ్ల వయసు దాటాక అత్యధిక సెంచరీలు బాదిన భారత క్రికెటర్లలో బ్యాటింగ్ గ్రేట్ సచిన్ టెండూల్కర్ ఉన్నాడు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు..



మాఘమాసం ప్రారంభం కావడంతో పెళ్లిలు ఎక్కువగా జరిగే అవకాశమున్నందున పెరిగిన బంగారం ధరలు ప్రజలకు, మహిళలకు షాక్ ఇచ్చాయి. గత రెండు నెలలుగా.. వరుసగా తగ్గుతూ.. పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు ఆదివారం కాస్త బ్రేక్ ఇచ్చాయి. కానీ సోమవారం మరోసారి బంగారం ధరలు పెరిగాయి. దీంతో నేడు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధర 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ పై రూ. 350 పెరగ్గా.. 22 క్యారెట్ల తులం బంగారం రూ.79,800 లకు చేరుకుంది.అలాగే 24 క్యారెట్ గోల్డ్ పై రూ.390 పెరగడంతో.. తులం బంగారం 87,060కు చేరుకుంది. దీంతో చరిత్రలో మొదటిసారి బంగారం 87వేల మార్కును తాకింది. ఇదిలా ఉంటే ఈ రోజు వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. మార్కెట్లో కేజీ సిల్వర్ ధర రూ. 1,07,000గా ఉంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ మొదలవడంతో నిత్యం పెరుగుతున్న బంగారం ధరలు పేద, మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారుతున్నాయి. ప్రతి పెళ్లిలో బంగారం తప్పనిసరి కావడంతో ధర ఎంత పెరిగిన ప్రజలు కొనకమానడం లేదు. ఈ ధరలు ఇలానే పెరిగితే త్వరలోనే తులం బంగారం లక్ష రుపాయలకు చేరే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

# సూర్యను వెక్కిరించిన కోహ్లీ.. ఈ వీడియో చూస్తే నవ్వాగదు




టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అందరితో ఫన్నీగా ఉంటాడు. సీనియర్లతో పాటు జూనియర్లను కూడా కలుపుకొని వెళుంటాడు. జోక్స్ వేస్తూ డ్రెస్సింగ్ రూమ్ వాతవరణం ఆహ్లాదంగా ఉండేలా చూసుకుంటాడు. ఈసారి అతడి కామెడీకి సూర్యకుమార్ యాదవ్ బలయ్యాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ జోక్స్‌కు బాగా ఫేమస్. బ్యాట్ పట్టి గ్రౌండ్‌లోకి దిగితే అగ్రెషన్ మోడ్‌లోకి వెళ్లిపోయే కోహ్లీ.. ఫీల్డింగ్ టైమ్‌లో సహచర ఆటగాళ్లతో సరదాగా ఉంటాడు. డ్రెస్సింగ్ రూమ్‌లోనూ జోక్స్ వేస్తూ అందర్నీ నవ్వుల్లో ముంచెత్తుతాడు. సీనియర్లు, జూనియర్లు అనే తేడాల్లేకుండా అందరితో స్నేహం చేస్తుంటాడు విరాట్. యంగ్‌స్టర్స్‌తో కలసి అప్పుడప్పుడు అల్లరి చేస్తుంటాడు. జోక్స్ వేస్తూ కడుపుబ్బా నవ్విస్తుంటాడు. ఇమిటేషన్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న కింగ్.. ఈ టాలెంట్‌తో తోటి ప్లేయర్లను వెక్కిరిస్తుంటాడు. తాజాగా అతడు ఇమిటేషన్‌తో మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్‌ను వెక్కిరించాడు. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం.అచ్చం సూర్యకుమార్‌లాగే..!ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో టీమిండియా ఇన్నింగ్స్ సందర్భంగా డగౌట్‌లో కూర్చున్నాడు కోహ్లీ. మ్యాచ్‌లో ఆడని రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్‌తో కలసి జోక్స్ వేస్తూ నవ్వుల్లో మునిగిపోయాడు. ఇదే తరుణంలో సూర్యకుమార్ యాదవ్‌ను ఇమిటేట్ చేశాడు. గ్రౌండ్‌లోకి దిగితే నోట్లో చూయింగ్ గమ్ వేసుకోవడం సూర్యకు అలవాటు. బ్యాటింగ్, ఫీల్డింగ్ సమయంలో అతడు చూయింగ్ గమ్ నములడం గమనించే ఉంటారు. అదే సీన్‌ను నటించి చూపించాడు కోహ్లీ. నోరును అటూ ఇటూ అంటూ అతడు ఎలా నడుస్తాడో చూపించాడు విరాట్. ఎలా మాట్లాడతాడో కూడా చూపించడంతో అక్కడున్న సహచరులంతా నవ్వుల్లో మునిగిపోయారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, బారామతి వన్డేలో కోహ్లీ నిరాశపర్చాడు. కేవలం 5 పరుగులే చేసి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

# డెబ్యూ మ్యాచ్‌లోనే ఆల్‌టైమ్ రికార్డ్.. ఇతడితో టీమిండియాకు డేంజరే




డెబ్యూ మ్యాచ్ అంటే ఎంతటి టాలెంటెడ్ ప్లేయర్‌కైనా భయం పట్టుకుంటుంది. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో సహజంగానే ఒత్తిడి ఉంటుంది. తప్పక రాణించాలనే ప్రెజర్‌ను తట్టుకొని పెర్ఫార్మ్ చేయడం అంత ఈజీ కాదు. అందునా డెబ్యూ ప్లేయర్ అంటే ఒత్తిడి రెట్టింపుగా ఉంటుంది. ఇవన్నీ తట్టుకొని బెస్ట్ ఇవ్వడం అంత ఈజీ కాదు. కానీ కొందరు అసాధారణ ఆటగాళ్లు ఇవేవీ పట్టించుకోకుండా దుమ్మురేపుతారు. స్టన్నింగ్ పెర్ఫార్మెన్స్‌తో అందర్నీ మెస్మరైజ్ చేస్తారు. సౌతాఫ్రికా కుర్ర ఓపెనర్ మాథ్యూ బ్రీత్‌స్కీ అదే చేసి చూపించాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆల్‌టైమ్ రికార్డు క్రియేట్ చేశాడు. ఆ రికార్డు ఏంటో ఇప్పుడు చూద్దాం..గుర్తుండిపోయే ఇన్నింగ్స్!న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో మాథ్యూ బ్రీత్‌స్కీ భారీ సెంచరీతో మెరిశాడు. 148 బంతుల్లో 150 పరుగుల థ్రిల్లింగ్ నాక్‌తో అలరించాడు. 11 బౌండరీలు బాదిన మాథ్యూ బ్రీత్‌స్కీ.. 5 భారీ సిక్సులు కొట్టాడు. సింగిల్స్, డబుల్స్‌తో కివీస్ బౌలర్లను కంగారెత్తించిన సౌతాఫ్రికా చిచ్చరపిడుగు.. అడపాదడపా బిగ్ షాట్స్ ఆడాడు. తన జోన్‌లోకి వచ్చిన ప్రతి బాల్‌ను మైదానం బయటకు పంపించాడు. చూడచక్కటి కవర్ డ్రైవ్స్‌తో పాటు పుల్ షాట్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అరుదైన ఘనత సాధించాడు మాథ్యూ బ్రీత్‌స్కీ. ఎవరికీ సాధ్యం కాని రికార్డును తన పేరు మీద రాసుకున్నాడు.ఆపకపోతే ప్రమాదమే!వన్డేల్లో డెబ్యూ మ్యాచ్‌లో 150 స్కోరు చేసిన ఫస్ట్ ప్లేయర్‌గా ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేశాడు మాథ్యూ బ్రీత్‌స్కీ. అతడి ఇన్నింగ్స్ చూసిన నెటిజన్స్ భారత్‌కు డేంజరే అని అంటున్నారు. త్వరలో మొదలవనున్న చాంపియన్స్ ట్రోఫీలో సౌతాఫ్రికా మన గ్రూప్‌లో లేదు. కానీ సెమీస్ లేదా ఫైనల్స్‌లో ఎదురుపడొచ్చు. అదే జరిగితే ఈ చిచ్చరపిడుగును ఆపాలని.. లేకపోతే రోహిత్ సేనకు ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.

# హిట్‌మ్యాన్ కా హుకుం.. అంతుపట్టని సమస్యకు పిండం పెట్టాడు




భారత సారథి రోహిత్ శర్మ ఈ మధ్య కాలంలో ఎప్పుడూ లేనంతగా విమర్శలు ఎదుర్కొన్నాడు. అతడి పనైపోయింది.. రిటైర్మెంట్ తీసుకోవాలని క్రిటిక్స్ విమర్శించారు. టీ20ల మాదిరిగానే అతడు వన్డేలు, టెస్టులకూ గుడ్‌బై చెప్పాల్సిన సమయం వచ్చిందని కామెంట్స్ చేశారు. కొత్త తరానికి పగ్గాలు ఇచ్చేసి రెస్ట్ తీసుకోమన్నారు. ఫిట్‌నెస్ లేదు, ఫామ్‌లో లేడంటూ హిట్‌మ్యాన్‌ను నానా మాటలు అన్నారు. కానీ వేటినీ లెక్కచేయని టీమిండియా కెప్టెన్.. తన బ్యాట్‌తోనే అన్ని ప్రశ్నలు, విమర్శలకు సమాధానం ఇచ్చాడు. ఇంగ్లండ్‌తో బారామతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో సంచలన ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. 76 బంతుల్లోనే సెంచరీ మార్క్‌ను అందుకొని హిట్టింగ్ అంటే తన తర్వాతే ఎవరైనా అని మరోమారు నిరూపించాడు.నోళ్లు మూయించాడు!రెండో వన్డేలో 90 బంతుల్లో 119 పరుగులు చేశాడు రోహిత్. ఇందులో 12 బౌండరీలు, 7 భారీ సిక్సులు ఉన్నాయి. ఇన్నింగ్స్ ఆరంభంలో కాస్త తడబడినా.. ఒకట్రెండు బడా షాట్లు కొట్టాక అతడు రిథమ్ అందుకున్నాడు. క్రీజులో సెటిల్ అయ్యాక ఉతుకుడు మొదలుపెట్టాడు. వుడ్, రషీద్, అట్కిన్సన్, మహ్మూద్, ఓవర్టన్.. ఇలా ఏ బౌలర్‌నూ వదలకుండా బాదేశాడు. అతడి నాక్ వల్ల 304 పరుగుల భారీ లక్ష్యాన్ని ఇంకో 33 బంతులు ఉండగానే భారత్ ఛేజ్ చేసేసింది. అయితే ఒక్క ఇన్నింగ్స్‌తో విమర్శకుల నోళ్లు మూయించిన రోహిత్.. చాన్నాళ్లుగా వేధిస్తున్న ఓ సమస్యకూ పిండం పెట్టేశాడని చెప్పొచ్చు. అది మరేదో కాదు.. షార్ట్ బాల్ వీక్‌నెస్.బలం కూడగట్టుకున్నాడు!షార్ట్ లెంగ్త్ డెలివరీస్‌ను పుల్ షాట్ ద్వారా బౌండరీలు, సిక్సులుగా మలచడం రోహిత్ ప్రత్యేకత. అతడి పుల్ షాట్‌కు ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రిలీజ్‌కు ముందే సినిమా చూసే ఛాన్స్.. అస్సలు మిస్ చేసుకోకండి




పేపర్ బాయ్ సినిమాతో దర్శకుడిగా అందరినీ ఆకట్టుకున్నారు జయ శంకర్. 'అరి' అనే ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమాతో మరోసారి ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ప్రస్తుతం సినిమాను ప్రమోట్ చేసుకునే పనిలో టీం బిజీగా ఉంది. ఇప్పటికే సైకో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన అరి మూవీని ప్రత్యేకంగా ప్రదర్శించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మఠాధిపతులు, స్వామిజీలు ఈ మూవీని వీక్షించి ప్రశంసలు కురిపించారు. భగవద్గీతలోని సారాన్ని అరి చిత్రంలో అద్భుతంగా చూపించారు అని చూసిన ప్రతీ ఒక్క ఆడియెన్ చెబుతున్నారు. ఈ చిత్రంలో అనసూయ, సాయి కుమార్, శుభలేఖ సుధాకర్ వంటి భారీ తారాగణం నటించింది. అరిషడ్వర్గాల మీద తీసిన ఈ చిత్రం ఇప్పటి తరానికి చాలా ముఖ్యమని, సినిమా అద్భుతంగా ఉందని స్పెషల్ షోను చూసిన వారంతా పొగిడేస్తున్నారు. ఇక అరి మూవీని ప్రస్తుతం వీక్షించేందుకు కొంత మందికి అవకాశాన్ని కల్పిస్తోంది చిత్రయూనిట్. మైథలాజికల్ థ్రిల్లర్ జానర్లను ఇష్ట పడే ఆడియెన్స్‌కు ఈ చిత్రం మరింతగా నచ్చేలా ఉంటుంది. సినీ లవర్స్ అంతా కూడా ముందుగానే అరి మూవీని చూసే అవకాశాన్ని చిత్రయూనిట్ కల్పిస్తోంది. ఇలా విడుదలకు ముందే సినిమాను చూపించే చేయరు.

# పృథ్వీ వ్యాఖ్యలపై విశ్వక్ ఆవేదన

ఆదివారం హైదరాబాద్ లో జరిగిన విశ్వక్ సేన్ 'లైలా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటుడు పృథ్వీరాజ్ చేసిన పొలిటికల్ కామెంట్స్ కాంట్రవర్సీని క్రియేట్ చేశాయి. దీంతో పలువురు విశ్వక్ 'లైలా'ని బ్యాన్ చేయాలనీ సోషల్ మీడియాలో హల్ చల్ సృష్టించారు. అలాగే ఈ సినిమా పైరసీ ప్రింట్ ని రిలీజ్ చేస్తామని ధమ్కీలు ఇస్తున్నారు. దీంతో ఈ చిత్ర నిర్మాత సాహూ గారపాటి, హీరో విశ్వక్ సేన్ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించి ఆవేదన వ్యక్తం చేశారు.మొదటగా నిర్మాత సాహూ గారపాటి మాట్లాడుతూ.. ' సోషల్ మీడియాలో బాయ్ కాట్ లైలా అనే హ్యాష్ ట్యాగ్ చూసి షాక్ అయ్యాను. పృథ్వీ కామెంట్స్ చేసినప్పుడు మేము అక్కడ లేము. చిరంజీవి గారికోసం కోసం బయట వెయిట్ చేస్తున్నాం. సినిమా అనేది ఎందరో కష్టంతో తయారవుతుంది. చివరకు మేము అందరికి క్షమాపణలు తెలుపుతున్నాం' అన్నారు.హీరో విశ్వక్ మాట్లాడుతూ.. 'బాయ్ కాట్ లైలా అని



ట్రెండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు 25 వేల ట్వీట్స్ వేశారు. ముఖ్యంగా వాడి ఖాతాలో వీడు బలి, త్వరలోనే సినిమా ప్రింట్ రిలీజ్ చేస్తామని ట్వీట్స్ చేస్తున్నారు. మా సినిమాను పైరసీ చేస్తామని అంటున్నారు. సినిమాలు వాళ్లంటే చులకన అయిపోయారు. సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఆయన ఆ వ్యాఖ్యలు చేసే సమయంలో నేను చిరంజీవి గారిని రిసీవ్ చేసుకోవడానికి బయటకు వెళ్ళాను. ఆయన స్టేజ్ పైన ఏం మాట్లాడారో కూడా మాకు అప్పుడు తెలీదు. ఈవెంట్ అయిపోయాక ఇంటికి వెళ్ళాక ఈ విషయం తెలిసింది. మా కంట్రోల్ లోని విషయం గురించి మేము ఏం చేయగలం. దయచేసి సినిమాని బలి చేయకండి' అంటూ మాట్లాడారు.ఆదివారం జరిగిన లైలా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో నేను మేకల సత్తి అనే క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా ప్రారంభమైనప్పుడు మొత్తం 150 వరకు మేకలు ఉండేవి కానీ పూర్తయ్యే సమయానికి 11 మేకలు అయ్యాయి.


# ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా మారిన ఎన్టీఆర్

తారక్ పేరు ఇప్పుడు అంతర్జాతీయంగా మార్మోగుతుంది. పెద్ద గ్లోబల్ వేదికలపై తారక్ పేరు వినిపించడం సాధారణంగా మారిపోయింది. తాజాగా అలాంటి పరిణామమే మరొకటి చోటు చేసుకుంది.ఎన్టీఆర్ ఈ పేరు తెలుగు రాష్ట్రాల్లో ఎంత పెద్ద బ్రాండ్ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ తర్వాత ఆయన వారసత్వాన్ని ఆయన కుమారులు, కూతుర్లు, అల్లుళ్లు, మనవళ్లు, మనవరాళ్లు అన్ని రంగాల్లో గొప్పగా ముందుకు తీసుకుపోతున్నారు. ఇక నటన రంగంలో జూనియర్ ఎన్టీఆర్ తాతకు తగ్గ మనవడిగా గొప్ప శిఖరాలను అధిరోహిస్తునాడు. ఈ మధ్య కాలంలో ఆయన పేరు అంతర్జాతీయంగా మార్మోగడం తెలుగు వారికి గర్వ కారణంగా నిలుస్తున్నాడు. ఇటీవల ప్రపంచ ప్రఖ్యాత ఫిఫా వరల్డ్ కప్ దిగ్గజ ఫుట్ బాల్ ప్లేయర్స్ నెయ్‌మార్, టెవెజ్, రొనాల్డోల పుట్టినరోజు నాడు నాటు స్టెప్పులతో హ్యాపీ బర్త్ డే ఎన్టీఆర్ అని పోస్ట్ చేయడం గ్లోబల్ వైడ్ గా సంచలనం సృష్టించింది. తాజాగా ఇండియా



టూర్ లో బిజీగా గడుపుతున్న అమెరికన్ పాప్ ఐడల్ ఎడ్ షీరన్ బెంగుళూరు కన్సర్ట్ లో గాయని శిల్పారావుతో కలిసి దేవర చిత్రంలోని 'చుట్టమల్లె' సాంగ్ ని పాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. దీనికి ఎన్టీఆర్ రియాక్ట్ అవుతూ.. " సంగీతానికి బౌండరీలు లేవు. ఎడ్ ఈ పాటని తెలుగులో పాడటం చాలా స్పెషల్"గా అనిపించిందని ఆయన పేర్కొన్నాడు. అలాగే ప్రపంచ ప్రఖ్యాత ఆస్కార్ అకాడమీ కూడా తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ఇద్దరు ఇండియన్స్ ని మాత్రమే ఫాలో అవుతుంది. అందులో ఒకరు బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్ ఖాన్ కాగా మరొకరు టాలీవుడ్ 'బాద్ షా' ఎన్టీఆర్.'ఎడ్'కు పోలీసుల ఝలక్ఇదిలా ఉండగా ఎడ్.. ఆదివారం బెంగళూరు సిటీలోని చర్చ్ స్ట్రీట్ లో ఫ్యాన్స్ కోసం ఒక సర్ప్రైజింగ్ స్ట్రీట్ సైడ్ గిగ్ నిర్వహించాడు. ఇందులో ఆయన షేప్ ఆఫ్ యు పాట పాడుతూ.. ఎంటర్టైన్ చేస్తుండగా పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. దీన్ని వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. ఎడ్ పాడుతుండగానే మైక్ వైర్లు పీకేశారు. ఒకవైపు దీనికోసం మేము పర్మిషన్ తీసుకున్నాం అని వారిస్తున్నా పోలీసులు వినకపోవడంతో.. మళ్ళీ నెక్స్ట్ టైమ్ కలుద్దాం అని ఎడ్ షీరన్ చెప్పుకుంటూ వెళ్ళిపోయాడు. దీంతో ఎడ్ అభిమానులు పోలీసులపై మండిపడుతున్నారు. ఇప్పటికే చెన్నై, హైదరాబాద్, పూణే, బెంగళూరులో షోలు పూర్తి చేసుకున్న ఎడ్ నెక్స్ట్.. షిల్లాంగ్,చేయనున్నాడు.

## బ్లాక్ బస్టర్ లవ్ సునామి



నాగా చైతన్య సాయి పల్లవి జంటగా నటించిన తాజా చిత్రం 'తాండేల్' ఇటీవలే విడుదల అయ్యింది. కాగా, ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకులను ఆకట్టుకుంది. యువ ప్రేక్షకులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు పోటెత్తారు. దీంతో తాండేల్ చిత్రం నాగ చైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్‌గా నిలిచింది.ఈ సినిమా సక్సెస్ అయిన సందర్భంగా 'బ్లాక్ బస్టర్ లవ్ సునామీ' అనే ఈవెంట్ ని నిర్వహిస్తున్నారు మూవీ మేకర్స్. అందులో భాగంగా రేపు విజయవాడ, ఏలూరు, రాజమండ్రిలో ప్రేక్షకులతో కలిసి సినిమాని వీక్షించనున్నారు చిత్ర బృందం.దర్శకుడు చందూ దర్శకత్వం వహించిన ఈ సినిమాని అల్లు అరవింద్ సమర్పించారు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇక రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తన అసాధారణమైన సంగీతంతోరెట్టింపు చేశాడు.

## నువ్వు.. నేను.. 20 వసంతాలు మహేశ్ బాబు ఎమోషనల్ పోస్ట్



సినిమా ఇండస్ట్రీలో లవ్ మ్యారేజ్ సర్వసాధారణం. చాలామంది హీరోహీరోయిన్లు ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. ఆ జంటల్లో మొదటగా గుర్తొచ్చే జంట మహేశ్- నమ్రత. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, నమ్రత వివాహబంధంలోకి అడుగుపెట్టి నేటికి(ఫిబ్రవరి 10) 20 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో మహేశ్ బాబు ఇన్ స్టా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. "నువ్వు, నేను, బ్యూటిఫుల్ 20 వసంతాలు.. ఎప్పటికీ నీతోనే నమ్రత" అని ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అటు మహేశ్ బాబు ఫ్యాన్స్ తో పాటు సెలబ్రిటీలు, ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు.2000లో వంశీ చిత్రంలో మహేశ్, నమ్రత హీరోహీరోయిన్లుగా నటించారు. అక్కడి నుంచి వారి పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఫిబ్రవరి 10, 2005లో ముంబయిలో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. నమ్రత.. మహేశ్ కంటే నాలుగేళ్లు పెద్ద. ఆమె సినిమాల్లోకి రాకముందే మిస్ ఇండియా పోటీల్లో గెలుపొందింది. వివాహం తర్వాత పూర్తిగా కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ ఉంది. వీరికి ఇద్దరు పిల్లలు. సితార, గౌతమ్.. గౌతమ్ విదేశాల్లో ఇటీవల ఇంటర్ పూర్తి చేశాడు. ఇక సితార సోషల్ మీడియా ద్వారా ఇప్పటికే చాలా మంది ఫాలోవర్స్ ను సంపాదించింది.ఇక సూపర్ స్టార్ మహేశ్ బాబు- రాజమౌళి దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే.29' వర్కింగ్ టైటిల్ తో ఈ మూవీ రూపొందుతోంది. ఈ చిత్రం షూటింగ్ ఇటీవల స్టార్ట్ అయింది. ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు సమాచారం.

# లేడీ గెటప్.. ఆ రోజుల్ని గుర్తు చేసుకున్న చిరు

విశ్వక్‌సేన్ హీరోగా రామ్ నారాయణ దర్శకత్వం వహించిన చిత్రం 'లైలా'(%ఖుఅశ్రీఖ%). సాహు గారపాటి నిర్మాతగా ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానుంది. ఇందులో విశ్వక్‌సేన్ లేడీ గెటప్‌లో కనిపిస్తారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో అతిథిగా హాజరైన చిరంజీవికి (%జష్ట్రఅతీఖఅయవవజఱ%) సర్‌ప్రైజ్ చేశారు. గతంలో చంటబ్బాయ్ చిత్రంలో చిరు వేసిన గెటప్‌ను ఏవీలో చూపించి పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఆ వీడియో చూసిన చిరంజీవి దీనిపై స్పందిస్తూ "ఇదెక్కడ దొరికిందయ్యా మీకు! వీటిని నేను చూసే కొన్నేళ్లు అవుతుంది" అంటూ ఆశ్చర్యపోయారు. గెటప్ గ్లామర్‌లో పోటీ పెడితే నన్ను దాటిపోయాడు విశ్వక్. అతను కొంచెం బొద్దుగా ఉండటం వల్ల మరింత గ్లామర్‌గా కనిపిస్తున్నాడు. సినిమా చూశాక తట్టుకోగలనో లేదో చూడాలి" అని సరదాగా సంభాషించారు. అలాగే చంటబ్బాయ్ సినిమాలో గౌనుతో తలపై టోపీ పెట్టుకొని కనిపిస్తారు. ఈ గెటప్ వెనుక ఉన్న ఆసక్తికర విషయాన్ని తాజాగా పంచుకున్నారు. జంధ్యాల గారు లేడీ గెటప్ గురించి చెప్పినప్పుడు ఆసక్తిగా



అనిపించింది. అయితే, మీసాలు తీసేయాలని చెప్పారు. దాంతో నేను ఒక కండీషన్ పెట్టాను. అప్పుడు సెట్‌లో దాదాపు 60-70 మంది పనిచేస్తున్నారు. 'వారందరూ మీసాలు తీస్తే, ఆఖరుగా తీసేవాడిని నేనవుతా' అని చెప్పా. దాంతో సెట్‌లో పనిచేస్తున్న వారందరూ మీసాలుని తీశారు. ఇక లేడీ గెటప్‌లో మా కుటుంబసభ్యులు నన్ను చూడలేకపోయారు. 'మీసాలు పెంచేవరకూ కళ్ల ముందు కనపడొద్దు అన్నారు" అంటూ 'చంటబ్బాయి' సంగతులను చిరంజీవి గుర్తుచేసుకున్నారు. జంధ్యాల దర్శకత్వంలో చిరంజీవి హీరోగా నటించిన కామెడీ డ్రామా 'చంటబ్బాయి'. ఆయనకున్న మాస్ ఇమేజ్‌కు విభిన్నంగా చేసిన ఈ ప్రయత్నం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, ఆయన కెరీర్‌లో కల్ట్ క్లాసిక్ చిత్రంగానూ నిలిచింది.ప్రస్తుతం చిరంజీవి వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' అనే సోషియో ఫాంటసీ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రాన్ని సమ్మర్‌లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీని తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడితో ఓ సినిమా చేయనున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది.

# సాయిపల్లవికి బాగా ఇష్టమైన తెలుగు సూపర్‌స్టార్

సహజమైన అందంతో అలరారే సాయిపల్లవి గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. కథ నచ్చితేనే, అందులోను తన పాత్రకు ప్రాధాన్యం ఉంటేనే ఒప్పుకుంటుంది. లేదంటే ఖరాఖండిగా సినిమా చేయను అని చెప్పేస్తుంది. అటువైపు చిరంజీవి లాంటి మెగాస్టార్ సినిమా అన్నా, ఇటువైపు మహేష్ బాబు సినిమా అన్నా తన పాత్రకు ప్రాధాన్యత మాత్రమే చూసుకుంటుంది. అందుకే ఇప్పుడు హీరోయిన్లలో ఎవరికీ లేని ఎనలేని ప్రాధాన్యత సాయిపల్లవికి దక్కుతోంది. అందుకు కారణం ఆమె వైఖరి, ఆమె నటన, ఆమె వ్యక్తిత్వం. తన వ్యక్తిత్వంతోనే ఎంతోమంది అభిమానులను దక్షిణ భారతదేశంలో సంపాదించుకుంది.ఆయనంటే తనకు ఎందుకు ఇష్టమంటే తన నటనతో పాత్రకు ప్రాణం పోస్తుంది. తాజాగా విడుదలైన అమరన్ లోకానీ, తండేల్ లోకానీ ఆమె అభినయానికి ఫిదా అవని అభిమానులు లేరంటే అతిశయోక్తి కాదు. అటువంటి



సాయిపల్లవికి తెలుగులో ఒక ఇష్టమైన హీరో ఉన్నారు. ఆయన ఎవరంటే.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. పవన్ అంటే తనకు ఎంతో ఇష్టమని సాయిపల్లవి తండేల్ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్నప్పుడు చెప్పింది. ఆయనంటే తనకు ఎందుకు ఇష్టమో కారణం కూడా చెప్పింది. అంత పెద్ద సూపర్ స్టార్ అయినప్పటికీ ఎటువంటి ఇగో లేదని, ఎంతో నిరాడంబరంగా ఉంటారంది. అందరితో కలిసిపోతూ, అందరి కష్టాలు తీరుస్తూ, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం పవన్ కల్యాణ్‌దంటూ కొనియాడింది. పవన్ కల్యాణ్ వైఖరి అంటే తనకు ఎంతో ఇష్టమని, అందుకే ఆయనకు డైహార్డ్ అభిమానిగా మారానని చెప్పింది.మొదటి సినిమా అవుతుందనే అంచనాలున్నా యితండేల్ సినిమా ప్రస్తుతం సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతోంది. ఈ చిత్రం ఇప్పటివరకు రూ.42 కోట్లు వసూలు చేసింది. అక్కినేని నాగచైతన్యకు తొలిసారిగా రూ.100 కోట్ల సినిమా అవుతుందన అంచనాలున్నాయి. గీతా ఆర్ట్స్ బ్యానరుపై అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో దీన్ని నిర్మించారు. చందు మొండేటి దర్శకత్వం వహించారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందరినీ అలరించడంతోపాట పాటలు సూపర్ హిట్ గా నిలిచాయి. దేశభక్తి, ప్రేమకథ కలిపి సినిమాగా తీర్చిదిద్దారు.

## 'పుష్ప-2'పై చిరంజీవి షాకింగ్ కామెంట్స్..మన మనిషి కాదని అంటూ



మెగా , అల్లు ఫ్యామిలీల మధ్య గత కొంతకాలంగా విభేదాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. గతేడాది జరిగిన ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డికి నంద్యాల వెళ్లి మరీ తన మద్దతు ప్రకటించారు. మెగా ఫ్యామిలీ అంతా కూడా పవన్ కల్యాణ్‌కు అండగా నిలిస్తే..ఒక్క అల్లు అర్జున్ మాత్రం వైసీపీ అభ్యర్థికి తన మద్దతు ప్రకటించారు. అల్లు అర్జున్ మద్దతు ప్రకటించిన శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి ఓడిపోవడంతో మెగా అభిమానులకు అల్లు అర్జున్ ఒక్కసారిగా టార్గెట్ అయ్యారు.ఈ ఘటనతో మెగా ఫ్యామిలీ వర్సెస్ అల్లు ఫ్యామిలీ అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి. పైకి అంతా బాగానే ఉందని చెబుతున్నప్పటికి, లోలోపల మాత్రం వివాదాలు ఈ రెండు ఫ్యామిలీల మధ్య గట్టిగానే సాగుతున్నట్టు కనిపిస్తోంది. అల్లు అర్జున్ అరెస్ట్ ఎపిసోడ్‌లో కూడా మెగా ఫ్యామిలీ సైలెంట్‌గానే ఉంది. రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ఎవరూ కూడా అల్లు అర్జున్ అరెస్ట్ గురించి స్పందించలేదు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861